www.vishalabharati.com
epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్
20 సెప్టెంబర్ 2023
సంపుటి:1 సంచిక:347

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



## మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలి

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్
- కాంగ్రెస్ మోసపూరిత వాగ్ధానాలు నమ్మొద్దు
- డీఎస్సీ ఎగ్జామ్స్‌ను 6 నెలలు వాయిదా వేయాలి
- వర్సిటీ పార్ట్ టైమ్ అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి

2



## ఫైబర్ నెట్ స్కాంలో చంద్రబాబు
# ప్రధాన ముద్దాయి

### ఏసీబీ కోర్టులో చంద్రబాబుపై మరో పీటీ వారెంట్

టెర్రా సాఫ్ట్‌కు టెండర్లు కట్టబెట్టేందుకు అవకతవకలు

చంద్రబాబుకు వేమూరి హరిప్రసాద్ అత్యంత సన్నిహితుడు

విచారణకు స్వీకరించిన విజయవాడ ఏసీబీ కోర్టు

**విశాలభారతి,ఏపీబ్యూరో:**

ఏసీబీ కోర్టులో చంద్రబాబుపై మరో పీటీ వారెంట్ దాఖలు అయ్యింది. ఫైబర్ నెట్ స్కాంలో చంద్రబాబు ప్రధాన ముద్దాయిగా ఏసీబీ కోర్టులో ఏపీ సీఐడీ పీటీ వారెంట్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను ఏసీబీ కోర్టు విచారణకు స్వీకరించింది. కాగా ఫైబర్ నెట్ స్కాంలో రూ.115 కోట్ల నిధులు దోచుకున్నారని సిట్ దర్యాప్తులో తేలింది. 2019లోనే ఫైబర్ నెట్ స్కాంపై 19 మందిపై సీఐడీ కేసు నమోదు చేసింది. ఏ1గా వేమూరి హరి ప్రసాద్, ఏ2 మాజీ ఎండీ సాంబశివరావుగా పేర్కొంది. కాగా చంద్రబాబుకు వేమూరి హరిప్రసాద్ అత్యంత సన్నిహితుడు. దీంతో ఫైబర్ నెట్ స్కాంలో చంద్రబాబు పాత్రను సీఐడీ గుర్తించింది. టెర్రా సాఫ్ట్‌కు అక్రమ మార్గంలో

..మిగతా |2| లో

## 1400 మంది అమరవీరుల
# మరణానికి కారణం కాంగ్రెస్

- రాహుల్ గాంధీ ట్వీట్‌కు బండి సంజయ్ కౌంటర్
- మీ స్క్రిప్ట్ రైటర్‌ను మార్చుకోండి పప్పుజీ
- మీ ముత్తాత నుంచి అందరూ తెలంగాణను మోసం చేశారంటూ వ్యాఖ్య



..మిగతా |2| లో



# మగువకు పట్టం

### చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు

ఎన్నో ఏండ్లుగా నాన్చుతున్న ప్రభుత్వాలు

తాజాగా చొరవ తీసుకున్న మోడీ సర్కారు

నేడు లోక్ సభ, రాజ్యసభలో బిల్లు

విపక్షల విభిన్న స్వరాలు

క్రెడిట్ తనదేనంటున్న బీఆర్ఎస్



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘావల్ మంగళవారం లోక్ సభలో ప్రవేశపెట్టారు. కేంద్రం ఈ బిల్లుకి నారీ శక్తి వందన్ అభియాన్ అనే పేరు పెట్టింది. కానీ 2027 తర్వాతే రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. ఈ బిల్లు అమల్లోకి వస్తే చట్ట సభల్లో మహిళా సభ్యుల సంఖ్య 180 స్థానాలకు పెరుగుతుందని నిపుణులు అంటున్నారు. కేంద్రం తీసుకువస్తున్న ఈ మహిళా రిజర్వేషన్ల బిల్లు ప్రత్యేకతలివే..

**మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రత్యేకతలివే..**

మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘావల్ ఇవాళ లోక్ సభలో ప్రవేశపెట్టారు. కేంద్రం ఈ బిల్లుకి నారీ శక్తి వందన్ అభియాన్ అనే పేరు పెట్టింది. కానీ 2027 తర్వాతే రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. ఈ బిల్లు అమల్లోకి వస్తే చట్ట సభల్లో మహిళా సభ్యుల సంఖ్య 180 స్థానాలకు పెరుగుతుందని నిపుణులు అంటున్నారు. కేంద్రం తీసుకువస్తున్న ఈ మహిళా రిజర్వేషన్ల బిల్లు ప్రత్యేకతలేంటో చూద్దాం.. చట్ట సభల్లో మహిళల రిజర్వేషన్‌ను ఈ బిల్లు తప్పనిసరి చేస్తుంది. తాజా సవరణ ప్రకారం లోక్‌సభలోని మూడింట ఒక వంతు మహిళలకు సీట్లు రిజర్వ్ చేస్తారు. తద్వారా చట్ట సభలో మహిళల ప్రాధాన్యత పెరుగుతుంది. దేశ రాజధాని ఢిల్లీ శాసనసభకూ బిల్లు నిబంధనలు వర్తిస్తాయి. ఎస్సీ రిజర్వ్‌డ్ సీట్లలో మూడింత ఒక వంతు మహిళలకు కేటాయిస్తారు. ఈ విషయాన్ని అందులోని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. ఢిల్లీతో పాటు అన్నిరాష్ట్రాల శాసన సభలకు ఈ బిల్లు వర్తిస్తుంది. షెడ్యూల్డ్ కులాలు, తెగల వారి రిజర్వేషన్లతో పాటు మహిళలకు మూడింత ఒక వంతు సీట్లు రిజర్వ్ చేసి ఉంటాయి. రిజర్వేషన్లకు సంబంధించి రాజ్యాంగంలో 128వ సవరణ చేశాక జనగణన ప్రారంభించనున్నట్లు కేంద్ర పెద్దలు చెబుతున్నారు. జనగణన అయ్యాకే 2027 తర్వాత బిల్లు చట్ట రూపం దాల్చుతుందని స్పష్టం చేశారు.

చట్టసభ (పార్లమెంట్, రాష్ట్రాల అసెంబ్లీ)లలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కోసం మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. అయితే ఈ బిల్లు 27 ఏళ్లుగా నిలిచిపోయింది. ఈ బిల్లును తొలిసారిగా 1996 సెప్టెంబరులో హెచ్.డి దేవెగౌడ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అప్పటి నుంచి ప్రతి ప్రభుత్వం ఈ మహిళా

..మిగతా |2| లో



## మహిళా బిల్లు తేవడం సంతోషకరం

- మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఎమ్మెల్సీ కవిత హర్షం

**హైదరాబాద్,విశాలభారతి:**

పార్లమెంటులో మహిళా బిల్లును ప్రవేశపెట్టడంపై ఎమ్మెల్సీ కవిత హర్షం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ ప్రతిపాదించిన ప్రతి పార్టీ మద్దతు ఇస్తాయని తాము భావిస్తున్నట్లు ఆమె తెలిపారు. బిల్లులో ఓబీసీ రిజర్వేషన్ అంశం చేర్చకపోయినప్పటికీ.. జనగణన పూర్తయ్యే వరకు దానిని చేర్చే అవకాశం ఉంటుందని చెప్పారు. తొమ్మిదిన్నరేళ్లు కేంద్రం తాత్సారం చేసినా.. ఇప్పటికైనా మహిళా బిల్లును కేంద్రం తీసుకురావటం సంతోషకరంగా ఉందని కవిత చెప్పారు. కేంద్రం పారదర్శకంగా ఉండాలని బిల్లు విధి విధానాలను దాయాల్సిన అవసరం లేదన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక 2014లోనే మహిళా బిల్లుకు మద్దతు ఇచ్చినట్లు కవిత గుర్తు చేశారు. బిల్లు

..మిగతా |2| లో





## ఓట్లు దండుకునేందుకు
# ఆరు గ్యారంటీలు

### ముఖ్యమంత్రి ఎవరు అవుతారో కూడా తెలీదు

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ కటిక చీకట్లు గ్యారంటీ

బీఆర్ఎస్ లో చేరిన కోనేరు చిన్న సత్యనారాయణ

రజాకార్ సినిమాతో ప్రజల మధ్య చిచ్చు పెట్టే యత్నం: మంత్రి కేటీఆర్

**హైదరాబాద్,విశాలభారతి:**

ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకునే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అంటోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి ఎవరు అవుతారో తెలియని కాంగ్రెస్.. ఆరు గ్యారంటీ ఇస్తుందటనని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ కటిక చీకట్లు, తాగునీటి ఇక్కట్లు, ఎరువులు, విత్తనాల కోసం కష్టాలు గ్యారంటీ అని అన్నారు. కాంగ్రెస్ వస్తే రైతుబంధుకు, దళితు బంధుకు రాంరాం గ్యారంటీ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఐదేళ్లలో అయిదుగురు సీఎంలు, రాష్ట్రంలో రాజకీయ

..మిగతా |2| లో

## మహిళల 27 ఏండ్ల
# నిరీక్షణకు తెర

– ఎట్టకేలకు మహిళా రిజర్వేషన్ బిల్లుకు మోక్షం
– నాలుగు నెలల ముందే చెప్పిన రాహుల్ గాంధీ
– ఫలించిన హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ప్రత్యేక కృషి
– 40 ఏండ్లుగా పాలకుర్తిలో మహిళా సాధికారితకు చేయూత
– 9 ఏండ్లుగా మెజార్టీ ఉన్నా.. బీజేపీ బిల్లును నాన్చడంపై ఆగ్రహం
– కాంగ్రెస్ చొరవతో బిల్లు ఆమోదం పొందుతుందని ధీమా



# మగువకు పట్టం

**మొదటిపేజీ తరువాయి**

రిజర్వేషన్ బిల్లును ఆమోదించేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. 2010లో యూపీఏ ప్రభుత్వం రాజ్యసభలో ఈ బిల్లుకు ఆమోదం తెలపడంలో విజయం సాధించినా లోక్‌సభలో ఇరుక్కుపోయింది. ఈ బిల్లును పార్లమెంటు లో ఎప్పుడు ప్రవేశపెట్టారు.. ఎవరెవరు ప్రతిపక్షంలో ఉన్నారో ఆ వివరాలిలా ఉన్నాయి.

**1996లో బిల్లు ఎందుకు ఆమోదం పొందలేకపోయింది?**

హెచ్ డీ దేవెగౌడ ప్రభుత్వం తొలిసారిగా మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టింది. ఆ సమయంలో కేంద్రంలో 13 పార్టీల కూటమితో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం ఉంది. జనతాదళ్, మరికొన్ని పార్టీల నేతలు బిల్లును వ్యతిరేకించడంతో ఆగిపోయింది.

**నితీష్ కుమార్ నిరసన**

మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకత రావడంతో 31 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో బీహార్ సీఎం నితీష్ కుమారు కూడా ఉన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లులో కేవలం ఎస్సీ, ఎస్టీ మహిళలకే రిజర్వేషన్లు కల్పించడంపై మాట్లాడుతున్నారని, ఓబీసీ మహిళలకు కూడా రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

**బిల్లుకు వ్యతిరేకంగా శరద్ యాదవ్ వివాదాస్పద వ్యాఖ్యలు**

1997 లో మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్రం ప్రవేశపెట్టింది. అధికార కూటమిలోనే పార్టీలో ఈ బిల్లును వ్యతిరేకించాయి. శరద్ యాదవ్ ఈ బిల్లును వ్యతిరేకిస్తూ.. పర్కతి మహిళాన్ అంటూ వ్యాఖ్యానించారు. అంటే దీని వల్ల పట్టణ ప్రాంతాల్లోని పొట్టి జుట్టు ఉన్న మహిళలు మాత్రమే ప్రయోజనం పొందుతారని, అలాంటి వారు గ్రామీణ మహిళలకు ఎలా ప్రాతినిధ్యం వహిస్తారని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 1998లో ఆర్జేడీ, సమాజ్ వాదీ పార్టీ ఎంపీలు ఈ బిల్లుపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సభ మధ్యలో ఆర్జేడీ ఎంపీ సురేంద్ర ప్రసాద్ యాదవ్ లోక్ సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి నుంచి బిల్లు ప్రతులను లాక్కొని ముక్కలు ముక్కలు చేశారు. అంబేద్కర్ తన కలలోకి వచ్చిన అలా చేయమని చెప్పారని అన్నారు.

**కాలర్ పట్టుకుని గెంటేశారు**

1998 డిసెంబర్ 11న మరోసారి మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో వాగ్వాదం జరిగింది. ఎస్పీ ఎంపీ దరోగా ప్రసాద్ సరోజ్ ను మమతా బెనర్జీ కాలర్ పట్టుకుని కొట్టి సభ నుంచి గెంటేశారు. 2002, 2004, 2008, 2010 లోనూ ఆయన కేంద్ర సర్కారు మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకువచ్చే ప్రయత్నం చేశాయి. 2008లో యూపీఏ సర్కారు రాజ్యసభలో ప్రవేశపెట్టి ఆమోదం పొందింది. బీజేపీ, వామపక్షాలు, జేడీయూ పార్టీలు మద్దతు తెలిపాయి. సమాజ్ వాదీ పార్టీ, రాష్ట్రీయ జనతాదళ్ ఇప్పటికీ ఈ బిల్లును వ్యతిరేకిస్తూనే ఉన్నాయి. ఈ రెండు పార్టీలు యూపీఏలో భాగమే. యూపీఏ ప్రభుత్వం ఈ మహిళా రిజర్వేషన్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టకపోవడానికి ఇదే కారణం

# మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలి



**విశాల భారతి, హైదరాబాద్:**

కేంద్రం ప్రవేశపెట్టిన మహిళా బిల్లును స్వాగతిస్తున్నామని, కానీ చట్టసభల్లో మహిళలకు కల్పించిన 33 శాతం రిజర్వేషన్‌లో ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని బహుజన్ సమాజ్ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్ఎస్‌ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో లబ్ధిపొందడం కోసమే బీజేపీ 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టిందన్నారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన 50 శాతానికి పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఎస్సీ ఐఏఎస్ ఆఫీసర్‌జి.కృష్ణయ్యను హత్య చేసిన ఆనంద్ మోహన్ శిక్షను తగ్గించి జైలు నుంచి ఎందుకు విడుదల చేశారో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఇండియా కూటమిలో ఉన్న బీహార్ సీఎం నితీష్ కుమార్ సమాధానం చెప్పాలన్నారు.ఈడీ కేసులను తప్పించుకోవడం కోసమే కవిత మహిళా బిల్లు కోసం ధర్నా చేసిందన్నారు.బీఆర్ఎస్ లో మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సంఖ్య కేవలం ఆరుగురు ఆధిపత్య వర్గాలకు చెందిన వారేనన్నారు. నిజంగా కవితకు చిత్తశుద్ధి ఉంటే బీఆర్ఎస్ పార్టీలో మహిళకు రిజర్వేషన్లు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు.

కాంగ్రెస్ ప్రకటించిన ఆరు పథకాలు అమలకు ఆచరణ సాధ్యం కావని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు ఒరిగిందేమీలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత వాగ్దానాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని హెచ్చరించారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలను కేవలం ఆధిపత్య పాలకులు పథకాలకు లబ్ధిదారులుగా మర్చారన్న ఆయన బహుజనులకు అధికారంలో మాత్రం వాటా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఈ హామీలు ఎందుకు అమలు చేయడంలేదని ప్రశ్నించారు. గతంలో అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన 13,086 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తూ,డీఎస్సీ రాత పరీక్షలను ఆరు నెలలు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్‌టైమ్ అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ ఈ మేరకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు బహిరంగ లేఖ రాశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దయానందరావు, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్,అధికార ప్రతినిధులు డా.దేశగాని సాంబశివ గౌడ్,అరుణక్వీన్,జక్కని సంజయ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

**సోషల్ డెమోక్రటిక్ ఫోరం తీర్మానాలను పాలసీలుగా అమలు చేయండి : ఆకునూరి మురళి**

తెలంగాణలో విద్యా, వైద్యం, వ్యవసాయ రంగాన్ని సీఎం కేసీఆర్ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని మాజీ ఐఏఎస్ ఆఫీసర్ , సోషల్ డెమోక్రటిక్ ఫోరం (ఎస్డీఎఫ్) కన్వీనర్ ఆకునూరి మురళి అన్నారు. మంగళవారం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ను కలిసి, సోషల్ డెమోక్రటిక్ ఫోరం (ఎస్డీఎఫ్) చేసిన తీర్మానాలను పాలసీలుగా అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో 40 లక్షల నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. దేశంలో బీసీ కులగణన చేపట్టడంలో కేంద్రం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ విద్యను ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. బడ్జెట్ లో కేసీఆర్ విద్య కు కేవలం 6.4 శాతం నిధులే కేటాయిస్తుందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ కమిషన్ నియమించాలన్నారు. రైతు బంధు కౌలు రైతులకు ఇవ్వాలన్న ఆయన రైతు ఆత్మహత్యల్లో కౌలు రైతులే అధికమన్నారు. ఆయన వెంట ఎస్డీఎఫ్ కో కన్వీనర్లు రేగట్టే వెంకట్‌రెడ్డి, ప్రొ. లక్ష్మీనారాయణ, డా.ప్రీతి దయాల్, డా.రమా, డా. జగదీశ్వర్ ఉన్నారు.

# ఫైబర్ నెట్ స్కాంలో చంద్రబాబు ప్రధాన ముద్దాయి

**మొదటిపేజీ తరువాయి**

టెంబర్లు ఇవ్వడంపై సీఐడీ విచారణ జరిపింది. నిబంధనలకు విరుద్ధంగా టెండర్ గడువు వారం రోజులు పొడిగించినట్లు తేల్చింది. బ్లాక్ లిస్ట్‌లో ఉన్న టెర్రా సాఫ్ట్‌కు టెండర్ దక్కేలా మేమూరి చక్రం తిప్పారు. ఫైబర్ నెట్ ఫేజ్ 1లో రూ.320 కోట్లకు టెండర్లు వేయగా రూ. 115 కోట్ల అవినీతిని సీఐడీ గుర్తించింది. టెర్రా సాఫ్ట్‌కు టెండర్లు కట్టబెట్టేందుకు అవకతవకలు జరిగినట్లు సీఐడీ అధికారులు గుర్తించారు.

ఫైబర్ గ్రిడ్ కుంభకోణం జరిగిందిలా : గతంలో ఏపీ సివిల్ సప్లైస్‌కు సర్వీసులు అందించిన టెర్రాసాఫ్ట్ కంపెనీ. నాసిరకం ఈ పోస్ మిషన్లు పంపిణీ చేసినందుకు టెర్రా సాఫ్ట్‌ను నాడు బ్లాక్ లిస్టులో పెట్టిన ప్రభుత్వం. అయినా టెర్రాసాఫ్ట్‌పై అంతులేని ప్రేమ కురిపించిన చంద్రబాబు సర్కారు. టెర్రాసాఫ్ట్‌కు టెండర్లు కట్టబెట్టేందుకు నాడు చంద్రబాబు సర్కారు అవకతవకలు. బ్లాక్‌లిస్ట్ లో టెర్రాసాఫ్ట్‌ను రెండు నెలలు కూడా పూర్తి కాకుండానే తప్పించిన వైనం. బ్లాక్ లిస్ట్ లో పెట్టిన 2 నెలలకే టెర్రాసాఫ్ట్‌ను లిస్ట్ నుంచి తొలగించిన అప్పటి సివిల్ సప్లైస్ డైరక్టర్ రవిబాబు. హిమాచల్ ఫ్యూచరిస్టిక్ కమ్యూనికేషన్స్ కంపెనీతో జట్టు కట్టి ప్రాజెక్టు దక్కించుకున్న టెర్రాసాఫ్ట్. టెండర్లు దక్కించుకున్న తర్వాత హిమాచల్ ఫ్యూచరిస్టిక్ కమ్యూనికేషన్స్ కంపెనీని నిబంధనలకి విరుద్ధంగా బయటకి పంపిన టెర్రాసాఫ్ట్. ఇప్పటికే హిమాచల్ ఫ్యూచరిస్టిక్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ అనీల్ జైన్ స్టేట్ మెంట్ రికార్డు చేసిన సీఐడీ. తమని మోసం చేసినట్టు వాంగ్మూలమిచ్చిన హిమాచల్ ఫ్యూచరిస్టిక్ కమ్యూనికేషన్స్ వీపీ అనీల్ జైన్, నిబంధనలకి విరుద్ధంగా మరొక కంపెనీ నుంచి రూ.115 కోట్ల నాసిరకం మెటీరియల్‌ను కొనుగోలు చేసి ఫైబర్ నెట్‌కు సరఫరా చేసిన టెర్రా సాఫ్ట్. చంద్రబాబు సూచనల మేరకే టెర్రాసాఫ్ట్ వ్యవహారం మలుపులు తిరిగిందని సీఐడీ తేల్చింది.

చంద్రబాబుపై మరో కేసులో పీటీ వారెంట్ : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుపై మరో కేసులో పీటీ వారెంట్ దాఖలైంది. విజయవాడ ఏసీబీ కోర్టులో టీడీపీ అధినేతపై సీఐడీ పీటీ వారెంట్ దాఖలు చేసింది. ఫైబర్ నెట్ కేసులో నిందితుడిగా పేర్కొంటూ పీటీ వారెంట్ జారీ చేసింది. టీడీపీ హయాంలో నిబంధనలకు విరుద్ధంగా టెరాసాఫ్ట్ కంపెనీకి ఫైబర్ నెట్ కాంట్రాక్ట్ ఇచ్చారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో రూ.121 కోట్లకు పైగా అవినీతి జరిగిందని ఆరోపిస్తోంది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే పలువురిని విచారించింది. 2021లో ఫైబర్ నెట్ కుంభకోణంపై 19 మందిపై సీఐడీ కేసు నమోదయింది. నాటి ఎఫ్ఐఆర్‌లో ఏ1గా వేమూరి హరిప్రసాద్, ఏ2గా మాజీ ఎంపీ సాంబశివరావు ఉన్నారు. చంద్రబాబుపై ఇప్పటికే ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో పీటీ వారెంట్ ఉంది. మరోవైపు స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం కేసులో ఇప్పటికే చంద్రబాబు అరెస్టై రాజమండ్రి కేంద్రకారాగారంలో ఉన్నారు

# మహిళా బిల్లు తేవడం సంతోషకరం

**మొదటిపేజీ తరువాయి**

ఆమోదంతో భారతదేశంలో మహిళలు విశ్వం ముందు తలెత్తుకొని నిలబడేలా ఉంటుందని ఆకాశంలో సగం, భూమిలో సగం అధికారంలో సగమని మహిళా లోకం నినదించినట్లు అవుతుందని కవిత చెప్పారు. తెలంగాణలో కేసీఆర్ సీఎం అయ్యాక చాలా మంది మహిళలు సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, మార్కెట్ చైర్మెన్లుగా ఉన్నారని చెప్పారు. ఇప్పుడు మహిళా రిజర్వేషన్లు వస్తే సామాన్య మహిళలు అసెంబ్లీలలో, పార్లమెంటులో వెళ్లడానికి అవకాశం ఉంటుందని అన్నారు.

# ఓట్లు దండుకునేందుకు ఆరు గ్యారంటీలు

**మొదటిపేజీ తరువాయి**

అస్థిరత మాత్రం గ్యారంటీనని ధ్వజమెత్తారు. ఆరు గ్యారంటీలని డైలాగులు కొట్టిన కాంగ్రెస్ పార్టీ.. ఒక అభివృద్ధినైనా ప్రస్తావించిందానని పేర్కొన్నారు. బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కోనేరు చిన్న సత్యనారాయణ తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సెప్టెంబరు 17న జాతీయ సమైక్యత దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తే కేంద్రంలో ఉన్న వారికి నచ్చలేదని కేటీఆర్ అన్నారు. మానిన గాయాలను మళ్లీ కదిలించేలా రజాకార్ సినిమాతో ప్రజల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రజాకార్, కశ్మీర్ ఫైల్స్, కేరళ స్టోరీ అంటూ భావోద్వేగాలతో రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మోదీ ప్రభుత్వం, బీజేపీ తొమ్మిదేళ్లుగా దేశానికి, రాష్ట్రానికి అనేక మోసాలు చేసిందని ఆరోపించారు. మోదీ భ్రమల నుంచి ప్రజలు బయట పడుతున్నారన్నారు. కిషన్ రెడ్డికి ధైర్యముంటే 18కోట్ల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలేమయ్యాయని మోదీ ఇంటివద్ద ధర్నా చేయాలని కేటీఆర్ అన్నారు.

ఖమ్మం రాజకీయాలపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ నాయకులు డబ్బులిస్తే తీసుకోండి కానీ.. ఓటు మాత్రం కారు గుర్తుకే వేయాలని వ్యాఖ్యానించారు. ముల్లును ముల్లుతోనే.. మోసాన్ని మోసంతోనే జయించాలన్నారు. ఖమ్మంలో కొందరు బీఆర్ఎస్‌ను వీడి వెళ్లిపోయారని.. ఫర్వాలేదన్నారు. టికెట్, సీటు దక్కలేదన్న తమ బాధను ప్రజల బాధగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దశాబ్దాల పాటు అధికారంలో ఉన్నప్పుడు ఆ నాయకులు అభివృద్ధి ఎందుకు చేయలేదన్నారు. ఖమ్మం జిల్లాలో నాలుగు రకాలుగా చీలిపోయి అభివృద్ధికి దూరం కావద్దని మంత్రి కేటీఆర్ అన్నారు. "దళితులు, గిరిజనులకు కాకుండా నిధులను పక్కదారి పట్టించి.. ఇచ్చిన హామీలను నేరవేర్చడానికి డబ్బులు లేక కర్ణాటక కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మునిగిపోయింది. విద్యుత్ ఛార్జీలు పెంచి విద్యుత్ సంక్షోభాన్ని తెచ్చింది కర్ణాటకలో కాంగ్రెస్. వాళ్ల ఉపముఖ్యమంత్రి డీకే శివకుమారే స్వయంగా ఈ విషయం చెప్పారు. సభలో ఆరు గ్యారంటీలు అంటూ మోసం చేస్తున్నారు.. ఎప్పుడైనా అభివృద్ధి గురించి మాట్లాడారా?" అని కేటీఆర్ అన్నారు.ఖమ్మంలో గులాబీ జెండా ఎగరాలి : కేసీఆర్ రైతుబంధు కావాలో.. కాంగ్రెస్ రాబంధులు కావాలో తేల్చుకోవాలని కోరారు. అతి త్వరలో సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10లక్షల ఎకరాలకు నీరందిస్తామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో అన్ని స్థానాల్లో గులాబీ జెండా ఎగరేసి.. కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా చేయాలని ఖమ్మం ప్రజలను కేటీఆర్ కోరారు.



# ఉదయ్ పూర్ డిక్లరేషన్ అమలు చేయండి

- **కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నేత మర్రి నిరంజన్‌రెడ్డి**
- **ఏఐసీసీ నియోజకవర్గ ఇన్‌చార్జి 'గైఖాంగమ్ గాంగ్‌మీ' కి శుభాకాంక్షలు**
- **పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న యువతకు ప్రాధాన్యమివ్వాలని వినతి**

**విశాల భారతి, హైదరాబాద్** :చట్టసభల్లో యువతకు ప్రాధాన్యమివ్వడంలో తాను ముందుంటానని, పార్టీలో యువత పాత్ర, అవకాశాల గురించి హైకమాండ్‌సీరియస్‌గా పరిశీలిస్తోందని కాంగ్రెస్‌పార్టీ మణిపూర్‌సీనియర్‌నేత, ఏఐసీసీ నియమించిన ఇబ్రహీం పట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి గైఖాంగమ్ గాంగ్‌మీ అన్నారు. గాంగ్‌మీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియామకమైన సందర్భంగా సోమవారం టీపీసీసీ మెంబర్ , ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ నేత మర్రి నిరంజన్ రెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 22 ఏండ్లుగా ప్రజాప్రతినిధిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్నానన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తన పేరును పరిశీలించాలని కోరారు. వీరిద్దరి మధ్య గంటకు పైగా జరిగిన సుదీర్ఘ చర్చలో వివిధ అంశాలు మాట్లాడుకున్నారు. ఏఐసీసీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఉదయపూర్ డిక్లరేషన్ ప్రకారం పార్టీలో యువతకు అవకాశాలు కల్పించాలన్నారు. చర్చల అనంతరం సానుకూలంగా స్పందించిన గైఖాంగమ్ తప్పకుండా యువతకు ఫస్ట్ ప్రయారిటీ ఇస్తామని హామీ ఇచ్చినట్లు నిరంజన్ రెడ్డి తెలిపారు.

# 1400 మంది అమరవీరుల మరణానికి కారణం కాంగ్రెస్

**హైదరాబాద్,విశాలభారతి:**



తెలంగాణ అమరులను, వారి త్యాగాలను అవహేళన చేస్తూ ప్రధాని మోదీ మాట్లాడడం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని అవమానపరచడమేనని రాహుల్ గాంధీ చేసిన ట్వీట్‌కు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. మీ స్క్రిప్ట్ రైటర్‌ను మార్చుకోండి పప్పూజీ అంటూ ఎక్స్‌వేదికగా హితవు పలికారు. 1400 మంది అమరవీరుల మరణానికి కారణమైన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు సిగ్గు లేకుండా ప్రధానిని ప్రశ్నిస్తోందని బండి సంజయ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఒకే ఓటురెండు రాష్ట్రాలు అని తొలిసారి పిలుపునిచ్చింది దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయినని చెప్పి తెలిపారు. రాహుల్ గాంధీ ముత్తాత నుంచి ఇప్పటి వరకు అందరూ.. తెలంగాణను మోసం చేశారని ఆరోపించారు. వందలాది మంది అమరవీరుల మరణానికి కారణమైనందుకు నెహ్రూ కుటుంబ సభ్యులు ఎన్నిసార్లు క్షమాపణలు చెప్పాలని ప్రశ్నించారు. "మీ స్క్రిప్ట్ రైటర్‌ను మార్చుకోండి పప్పూజీ. మీ ముత్తాత నుంచి ఇప్పటి వరకు కాంగ్రెస్ తెలంగాణను మోసం చేసింది. వందలాది మంది అమరవీరుల మరణానికి కారణమైనందుకు మీ కుటుంబ సభ్యులు ఎన్నిసార్లు క్షమాపణలు చెప్పాలి?. జవహర్‌లాల్ నెహ్రూ జెంటిల్‌మన్ ఒప్పందం పేరుతో తెలంగాణను ఆంధ్రాలో విలీనం చేశారు. ఇందిరా గాంధీ 1969లో కాంగ్రెస్ ప్రభుత్వం కారణంగా దాదాపు 369 మంది ప్రాణాలు కోల్పోయారు.1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటైన రోజు నుంచి తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతామని రాజీవ్ గాంధీ 1985లో హామీ ఇచ్చారు. 1400 మంది ప్రాణాలను బలిగొన్న తర్వాత రాబోయేది బీజేపీ ప్రభుత్వం అని తెలిసి బిల్లును ప్రవేశపెట్టారు." అని బండి సంజయ్ అన్నారు.

జవహర్‌లాల్ నెహ్రూజెంటిల్‌మెన్ ఒప్పందం పేరుతో తెలంగాణను ఆంధ్రాలో విలీనం చేశారని బండి సంజయ్ అన్నారు. 1969లో ఇందిరాగాంధీ అధికారంలోకి వచ్చినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కారణంగా దాదాపు 369 మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటైన రోజు నుంచి తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతామని 1985లో అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. 1400 మంది ప్రాణాలను బలిగొన్న తర్వాత రాబోయేది బీజేపీ ప్రభుత్వమని తెలిసి పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టారని బండి సంజయ్ ట్విటర్ వేదికగా విమర్శలు చేశారు.

# మహిళల 27 ఏండ్ల నిరీక్షణకు తెర

- ఎట్టకేలకు మహిళా రిజర్వేషన్ బిల్లుకు మోక్షం
- నాలుగు నెలల ముందే చెప్పిన రాహుల్ గాంధీ
- ఫలించిన హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ప్రత్యేక కృషి
- 40 ఏండ్లుగా పాలకుర్తిలో మహిళా సాధికారితకు చేయూత
- 9 ఏండ్లుగా మెజార్టీ ఉన్నా.. బీజేపీ బిల్లును నాన్చడంపై ఆగ్రహం
- కాంగ్రెస్ చొరవతో బిల్లు ఆమోదం పొందుతుందని ధీమా



**విశాల భారతి, హైదరాబాద్:**

చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతించింది. 3 దశాబ్ధాల తమ కల నెరవేరిందని సోనియా గాంధీ అన్నారు. మోదీ సర్కార్ తీసుకున్న నిర్ణయం వెనుక కాంగ్రెస్ పార్టీ కృషి ఉందని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. మహిళా బిల్లు ఆమోదం ప్రక్రియ కొలిక్కి వచ్చిన క్రమంలో టీపీసీసీ మెంబర్, కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి మహిళలందరికీ శుభాకాంక్షలు చెప్పారు.

**బిల్లు ఆమోదం సులువే**

మహిళా రిజర్వేషన్లకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఆమెను విశాల భారతి పలకరించింది. ఈ సందర్భంగా పలు కీలక అంశాలను ఆమె ప్రస్తావించారు. ముందుగా 3దశాబ్దాల నిరీక్షణ ఫలించిందన్నారు. లోక్‌సభలో పూర్తి మెజారిటీ ఉన్నప్పటికీ.. మోడీ సర్కార్ మహిళా రిజర్వేషన్ బిల్లును 9 ఏళ్లుగా దాటవేస్తూ వచ్చిందని మండిపడ్డారు. ఇక చట్టసభల్లో మహిళల రిజర్వేషన్ బిల్లుపై కేంద్రం కేబినెట్ నిర్ణయం తీసుకోవడంతో బిల్లు ఆమోదం పొందడం సులువేనన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం తాను మొదటి నుంచి డిమాండ్ చేస్తున్న తెలిపారు. ఇటీవల అమెరికాకు వచ్చిన రాహుల్, కాంగ్రెస్ సీనియర్లతో ప్రత్యేకంగా సమావేశమై ఇదే అంశంపై చర్చించినట్లు పేర్కొన్నారు. బిల్లు ఆమోదం పొందేలా చూడాలంటూ కోరినట్లు తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం ఢిల్లీ స్థాయిలో తనకున్న పరిచయాలతో పార్టీ పెద్దలతో మాట్లాడినట్లు వెల్లడించారు.

**సీడబ్ల్యూసీ సమావేశాల్లో ప్రత్యేక చర్చ**

ఇటీవల హైదరాబాద్ వేదికగా జరిగిన సీడబ్ల్యూసీ సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఈ మేరకు ఇస్తూ తీర్మానం కూడా చేసిందన్నారు. ఎన్నో ఏళ్లుగా యావత్ దేశం ఎదురు చూస్తున్న మహిళా రిజర్వేషన్ బిల్లు ఇంతవరకు పార్లమెంటులో ఆమోదానికి నోచుకోకపోవడం ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు పలుమార్లు పార్లమెంటులో ఈ బిల్లును ప్రవేశపెట్టినప్పటికీ... పూర్తి స్థాయి మెజార్టీ లభించక అన్నిసార్లు బిల్లు వీగిపోయిందని చెప్పారు. ఈసారి ఆ బిల్లు గట్టెక్కే అవకాశాలు ఉన్నాయని ఝాన్సీరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

**మహిళా బిల్లు చరిత్ర**

లోక్‌సభలో తొలిసారిగా దేవెగౌడ నేతృత్వంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం సెప్టెంబర్ 12, 1996న 81వ సవరణ బిల్లుగా ప్రవేశపెట్టింది. ఇది సభ ఆమోదం పొందక రద్దయ్యింది. అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం 1998లో.. 12వ లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టింది. అప్పుడు కూడా బిల్లుకు తగిన మద్దతు లభించక ఫ్లాప్ అయ్యింది. ఇదే వాజ్‌పేయి ప్రభుత్వం 1999, 2002, 2003లో తిరిగి మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టారు. కానీ బిల్లుకు అన్ని పార్టీల నుంచి మద్దతు లభించలేదు. మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ-1 ప్రభుత్వం.. మే 6, 2008న రాజ్యసభలో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టింది. మే 9, 2008న బిల్లును స్టాండింగ్ కమిటీకి పంపారు. స్టాండింగ్ కమిటీ తన రిపోర్ట్‌ను డిసెంబర్ 17, 2009న సమర్పించగా.. 2010, ఫిబ్రవరిలో కేంద్ర కేబినెట్ ఆ నివేదికకు ఆమోదముద్ర వేసింది. చివరికి మార్చి 9, 2010న మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో 1861 ఓట్లతో ఆమోదం పొందింది. 2014లో 15వ లోక్‌సభ రద్దవడంతో అక్కడితో ఆ బిల్లు ప్రస్థానం అక్కడ ముగిసింది.

**రాహుల్‌దృష్టికి మహిళా బిల్లు ప్రస్తావన తెచ్చిన ఝాన్సీరెడ్డి**

మే నెల చివరిలో రాహుల్ గాంధీ అమెరికాలో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి భారతీయులతో ఆయన మాట్లాడారు. ఆ సమయంలో పలువురు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. శాన్ ఫ్రాన్సిస్కోలో హనుమాండ్ల ఝాన్సీరెడ్డి స్వయంగా రాహుల్ ముందు మహిళా రిజర్వేషన్ల బిల్లు గురించి ప్రస్తావించారు. అదే సమయంలో మహిళల సాధికారితకు కాంగ్రెస్ ముందుచూపును ప్రశంసించారు. అదేవిధంగా తనకున్న పరిచయాలతో రాహుల్ తోపాటు కాంగ్రెస్ నేతలతో మహిళా రిజర్వేషన్ల గురించి చర్చించారు. తన వంతు ప్రయత్నం చేశారు. స్వయంగా అమెరికాలో వెటా(WETA) అనే సంస్థను స్థాపించి భారత ప్రవాస మహిళల సమస్యలు, కెరీర్ కోసం ఎన్నో ప్రయత్నాలు చేసి గుర్తింపు తెచ్చుకున్న ఝాన్సీరెడ్డి.. గత 40 ఏండ్లుగా పాలకుర్తిలోని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. తన సేవా కార్యక్రమాలను విస్తృతం చేసే యోచనలో భాగంగా కాంగ్రెస్ పార్టీలో చేరి రాజకీయాల్లోకి వచ్చ రాబోయే ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని ఢీకొట్టబోతున్నారు.

# కల్లు గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**జఫర్ గడ్, విశాల భారతి :** కల్లుగీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 22న హైదరాబాదు లోనీ ఇందిరా పార్కు వద్ద జరిగే కల్లుగీత కార్మికుల మహా ధర్నాకు సంబంధించి న వాల్ పోస్టర్స్ ను జనగామ జిల్లా జఫర్ గడ్ మండల కేంద్రంలోని చౌరస్తా దగ్గర మండల అధ్యక్షులు గడ్డం రాజు అధ్యక్షతన జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.అనంతరం తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల్నే వెంకట మల్లయ్య మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు.తాళ్లు ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి వందలాదిమంది చనిపోవడం ,కాళ్ళు చేతులు విరగడం,నడుము పడిపోవడం జరుగుతుంది. రెండు రోజులకు ఒకరు చనిపోతున్నారు.వీరి ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని,సేఫ్టి మోకులు ఇవ్వాలని,సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని,సెప్టెంబర్ 22 వ రోజు హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద మహాధర్నా నిర్వహిస్తు న్నాము.దీనికి రాష్ట్రనలుమూలల నుండి వేలాది మంది గీత కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సంవత్సరానికి సుమారు 550 మంది చెట్టుపై నుంచి జారి పడుతున్నారు.వీరిలో 180 మంది చని పోతున్నారు.కాళ్లు చేతులు విరుగుతున్నాయి. నడుములు పడిపోతున్నాయి.ఇంత ప్రమాదం ఏ వృత్తిలో లేదు. అని అన్నారు.కాపాడాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం పై ఉన్నది.మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన గౌడ ఆత్మీయ సమ్మేళనంలో పార్టీ అధ్యక్షులు,మంత్రివర్యులు కేటీఆర్ ప్రమాదాలు.

నివారించే చర్యలు తీసుకుంటామని గీత కార్మికులందరికీ ద్విచక్ర వాహనాలు ఇస్తామని,లిక్కర్ షాపులు సొసైటీలకు ఇస్తామని తదితర గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.వాటిని నేటి వరకు అమలు చేయలేదు. ఇటీవల జరిగిన లిక్కర్ షాప్ టెండర్ల లో సొసైటీలకు రిజర్వేషన్స్ కల్పించకుండా పాత పద్ధతినే కొనసాగించారు.ఇప్పటికైనా వారు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి. ప్రస్తుతం ఇస్తున్న ఎక్స్ గ్రేషియా యధావిధిగా కొనసాగిస్తూనే ముఖ్యమంత్రి కెసిఆర్ ఇటీవల ప్రకటించిన గీతన్న బీమా అమలు చేయాలి.

ఇటివల బిసి కుల వృత్తిదారులకు ఇచ్చిన జీవో నెంబర్ 5 ప్రకారం కల్లుగీత వృత్తి చేస్తున్న వారందరికీ రూ.1లక్ష చొప్పున ఆర్థిక సహకారం అందించాలి. సొసైటీలకు భూమి,కల్లుకు మార్కెట్,నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమల అభివృద్ధికి కృషి చేయాలి. 2021 డిసెంబర్ 10వ తేదీన కల్లుగీత కార్మిక సంఘం నిర్వహించిన రాష్ట్ర సదస్సులో పాల్గొన్న బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం ఐ.ఏ.ఎస్ మనం కోరిన విధంగా వృత్తిలో ప్రమాదాలు జరిగి చనిపోయిన వారి కుటుంబాలకు దహన ఖర్చులకు రూ.25వేలు, దెబ్బలు తగిలిన వారికి రూ.15వేలు ప్రభుత్వాన్ని ఒప్పించి టాడి కార్పోరేషన్ ద్వారా ఇస్తున్నారు. వీటిని పెంచి చనిపోయిన వారికి రూ.50వేలు గాయాలు తగిలిన వారికి రూ.25వేలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు కనకటి రాజయ్య,జిల్లా కమిటీ సభ్యులు నాయిని యాదగిరి,మాచర్ల రఘు రాములు,మెరుగు నర సింహాము,మండల కార్యదర్శి తాళ్లపల్లి మహేందర్,మెరుగు మహేందర్,గుండబోయిన సతీష్,బుడిగే సురేష్,బైరి నాగరాజు,పోశాల యకాంతం,కొడిమాల విశాల్ తదితరులు పాల్గొన్నారు.



# 14వ,రోజు చాక్ పెన్ డౌన్ లు

**కొనసాగుతున్న నిరసన వ్యక్తం**

**ఓయూ,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రము లోని 12 యూనివర్సిటీ లలో పనిచేస్తున్న బడ్జెట్ మరియు సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులలో పని చేస్తున్న కాంట్రాక్టు టీచర్స్ ని రెగ్యులరైజేషన్ చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అన్ని యూనివర్సిటీ లలో 14 వ, రోజుకు చేరుకుంది. పెన్ మరియు చాక్ డౌన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం తెల్సిందే. దీనిలో భాగంగా ఉస్మానియా యూనివర్సిటీ లోని ఆర్ట్స్ కాలేజీ లో పెండౌన్ మరియు చాక్ డౌన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. జేఏసీ నాయకులు ధర్మాతేజ, సిమర్ల విజేందర్ రెడ్డి మాట్లాడుతూ యూనివర్సిటీ లలో విద్యాభోదనా కుంటుపడుతున్న యూనివర్సిటీ అధికారులు మరియు ప్రభుత్వాలు నిమ్మకు నిరీత్తి నట్లు వ్యవహారిస్తున్నారు. తక్షణమే యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ ని రెగ్యులరైజేషన్ చేసి యూనివర్సిటీ ల అభివృద్ధికి పాటుపడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. సీఎం గారు మమ్మల్ని రెగ్యులజేషన్ చేస్తామని వరంగల్ లో వాగ్దానం చేయడం జగిగింది. వారిచ్చిన మాటను నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో కాలేజీ టీచర్స్ పళ్ళ రేష్మా రెడ్డి, టి. వెంకటేష్,బి.రమేష్, ఓ. కృష్ణయ్య,సనత్, మల్లేష్, స్రవంతి రెడ్డి.రాజు,బి.అశోక్, కె. హరీష్, పి.తిరుపతి, నరేందర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, జి.కిరణ్, ఉదయ్ కుమార్, ప్రకాష్, వాణి, పాల్గొన్నారు.

# మహిళా బిల్లు ఆమోదించాలి

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం.**



**హైదరాబాద్,విశాల భారతి:** చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించే మహిళా బిల్లు చారిత్రక అవసరమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అన్నారు. అన్ని రంగాల్లో మహిళలకు అన్యాయమే జరుగుతుందని ఈ బిల్లుకు ఆమోదం లభిస్తే చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు లభించడం ద్వారా వారి అభివృద్ధికి మరింత తోడ్పాటు ఇచ్చే అవకాశం కలుగుతుందన్నారు.

పార్లమెంట్ సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకువచ్చి ఆమోదించాలని ఇందుకు అన్ని పార్టీలు సహకరించాలని కోరారు. అలానే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ బిసి మహిళకు సబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు తన కార్యాలయం నుండి మంగళవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. మహిళలకు విస్తృత అవకాశాలు లేకపోతే దేశ ప్రగతి కూడా సాధ్యం కాదని విషయము అన్ని రాజకీయ పార్టీలు గుర్తించుకోవాలని, అదే సందర్భంలో బీసీలకు ప్రత్యేక వాటా కల్పించేందుకు దేశంలోని అన్ని పార్టీలు కృషి చేయవలసిన అవసరం ఉందన్నారు. ప్రత్యేక సమావేశాల్లో సుదీర్ఘకాలం పెండింగ్లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లు రావడం సంతోషంగా ఉందని తెలిపారు.



# అంగన్వాడీల చేత వెట్టి చాకిరి చేయిస్తున్రు

- **అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి**
- **టీపీసీసీ మెంబర్ చందా సంతోష్ కుమార్**

**బూర్గంపాడు, విశాల భారతి:** తెలంగాణ అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ చేస్తున్న నిరవధిక సమ్మెకు మంగళవారం నాడు టి పి సి సి సభ్యులు, నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ చందా సంతోష్ సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించారు.

ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ మాట్లాడుతూ గత 9 రోజులుగా తెలంగాణ అంగన్వాడి టీచర్స్ మరియు హెల్పర్స్ చేస్తున్న నిరవధిక సమ్మెకు పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరపున తమ మద్దతు ఉంటుందని,అంగన్వాడి ఉద్యోగుల్లో ఎక్కువగా మహిళలు, బడుగుబలహీన వర్గాలకు చెందిన వారేనని అన్నారు. వీరు 48 సంవత్సరాలుగా ఐ సి డి సి ఎస్ ద్వారా పేద ప్రజలకు తమ సేవలను అందిస్తున్నారని,అయినా వీరికి కనీస వేతనం రూ.26,000/, పెన్షన్, ఇ.ఎ స్.ఐ, గ్రాట్యుటీ, ఉద్యోగ భద్రతను ఈ ప్రభుత్వం కల్పించడం లేదని అన్నారు. మన పక్క రాష్ట్రాల్లో వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వీరికి హెల్త్ కార్డులు, పెన్షన్, గ్రాడ్యుటి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందిస్తున్నా మన రాష్ట్రంలో వీరి చేత వెట్టి చాకిరి చేయిస్తున్నారు అని ఎద్దేవా చేశారు. కెసిఆర్ ప్రభుత్వం ఇకనైనా వీరి సమస్యలను తీర్చకపోతే కాంగ్రెస్ పార్టీ వీరికి అండగా ఉంటుందని,రేపు అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ అని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేది కాంగ్రెస్ పార్టీ అని అందరూ గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యులు తాళ్లూరి చంద్రశేఖర్ చక్రవర్తి , బి బ్లాక్ అధ్యక్షులు బెల్లంకొండ వాసుదేవరావు , బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి , ఐ ఎన్ టి యు సి నాయకులు మారం వెంకటేశ్వర్ రెడ్డి, బూర్గంపాడు పట్టణ అధ్యక్షులు మందా నాగరాజు , కాటం నాగిరెడ్డి , భూక్య సుగుణ, భాగి వెంకట రావు , తదతరులు పాల్గొన్నారు.



# రాజకీయాల్లో వ్యక్తిగత కక్షలు మంచిది కాదు

**సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు**

**బూర్గంపాడు, విశాల భారతి :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో సారపాక సెంటర్ వద్ద నిర్వహిస్తున్న నిరసన దీక్షకు మంగళవారం నాడు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, తెలుగుదేశం నాయకులకు సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలతో వ్యక్తిగత కక్షలు మంచివి కావని అభిప్రాయపడ్డారు. చంద్రబాబు నాయుడు పేరు ప్రతిష్ట ఉన్న వ్యక్తిని ఆధారం లేని కేసులను అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. అధికారం బలముతో కేంద్రంలో బిజెపి ప్రతిపక్షాలపై దాడులు చేస్తుందని అదే పద్ధతులను రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలు ఆ విధంగా అనుసరిస్తున్నాయని అన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టుని చూస్తుంటే కచ్చితంగా దాని వెనక బిజెపి పెద్దలు ఉన్నారని స్పష్టమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాపినేని సరోజన ,పాండవుల రావణాసు రాయల వెంకటేశ్వర్లు, కందుకూరి నాగేశ్వరావు, సాధిక, మీనా, తదితరులు పాల్గొన్నారు.




# మెరిసిన ఆణిముత్యానికి అల్వాల్ లో ఘన సన్మానం

**అల్వాల్ ,విశాలభారతి:** ప్రపంచ బ్యాడ్మింటన్ సీనియర్ చాన్ ఛాంపియన్షిప్లో నగరానికి చెందిన శశిధర్ రజిత పథకని సాధించాడు ఈ సందర్భంగా అల్వాల్ సర్కిల్ కౌకూర్ లోని సి ఎం ఎస్ బ్యాడ్మింటన్ అకాడమీ లో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్నికీ బ్రిగేడియర్ మేజర్ జనరల్ రాకేష్ కుంద్ర హాజరయ్యారు ఈ సందర్భంగా ట్రైనింగ్ తీసుకుంటున్న విద్యార్థులు ఆయనతో ముఖాముఖిగా చర్చించారు. ఆయన సతీమణి ఆయన అంకుటిత దీక్షను పట్టుదలను ప్రస్తావిస్తూ అనుభవాలను నెమ్మరేసుకున్నారు 45 ఏళ్ల వయసులో ప్రపంచ ఛాంపియన్షిప్ పోటీల్లో రెండవ బహుమతి పొందడం పొందినందుకు నాకు చాలా సంతోషంగా ఉందని ఆయన సతీమణి తెలిపారు. ప్రపంచ బ్యాడ్మింటన్ లో ద్వితీయ స్థానంలో రావడం ఆషామాషీ విషయం కాదని అని బ్రిగేడియర్ మేజర్ జనరల్ రాజేష్ కుంద్ర ఆయన ఫిట్నెస్ గురించి పలు విధాలుగా కొనియాడారు ఈ సందర్భంగా అకాడమీ సభ్యులందరికీ కలిసి కేక్ కట్ చేశారు

# అర్హులకు పథకాలు అందించాలి

**పుల్లూరి సింహాద్రి**
**పి డి ఎస్ యు జిల్లా నాయకులు**



**మునగాల,విశాలభారతి:** రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి, బిసి బందు, దళిత బంధు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులైన పేద ప్రజలకు అందటం లేదని పి డి ఎస్ యు జిల్లా నాయకులు పుల్లూరి సింహాద్రి మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సింహాద్రి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో గృహాలక్ష్మి పథకానికి 48,752 మంది అర్హత కలిగి ఉన్నారని ప్రభుత్వ అధికారుల నివేదికలు చెబుతున్నాయి. అసలైన అర్హులకు కాకుండా అధికార పార్టీ నాయకులకు, ప్రజాప్రతినిధుల బంధువులకు మంజూరు చేస్తూ పేద ప్రజల ఉసురు మూటగట్టుకుంటున్నారని అన్నారు. దీని మూలంగా పేదలు నిరు పేదలుగా మిగిలిపోతున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు ఇదే తీరులో జరిగితే రానున్న రోజుల్లో గ్రామాలలో గర్షణలు జరిగే ఆస్కారం ఉందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలకి కేటాయించిన నిధులు ప్రజలు చెల్లించిన పన్నులతోటే నిర్వహణ జరుగుతుంది అని అన్నారు. గృహలక్ష్మీ, బీసీ బంధు, దళిత బంధు పథకాలను అర్హులైన వారికి మంజూరు చేయాలని సింహాద్రి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి విగ్రహాలు పంపిణీ



**మణుగూరు, విశాల భారతి :** మణుగూరు పట్టణంలో గణేశ్ ఉత్సవాలని పురస్కరించుకుని సోమవారం వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత మట్టి విగ్రహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ అందరూ మట్టి గణనాదులను పూజించి పర్యావరణ హితానికి దోహద పడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వందలాది స్థానిక ప్రజలు మట్టి ఉచిత విగ్రహాలు తీసుకునే అందుకు ఆసక్తి చూపారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు శేషు కుమార్, నాగ రత్నమని, విశ్వనాధ గుప్తా, బండారు నరసింహ రావు, దారా నర్సింహారావు, సముద్రాల కృష్ణ మూర్తి, కొల్లూరి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



# పదవుల కోసమే వచ్చేవారికి కాంగ్రెస్ పార్టీలో స్థానం లేదు

- **రాయల నాగేశ్వరావు కారు ఎక్కేందుకు సిద్ధంగా ఉన్నారు**
- **మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాసరావు**

**తిరుమలాయపాలెం, విశాల భారతి :** కాంగ్రెస్ పార్టీలో అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉండాలి తప్ప పదవులు ఆశించే వారికి కాంగ్రెస్ పార్టీలో స్థానం లేదని పదవుల కోసం అయితే ఎంతో మంది సీనియర్లు వేచి ఉన్నారని విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ అన్నారు. ఇటీవల రాయల నాగేశ్వరావు సొంత పార్టీలో ఉంటూ ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి స్వయంగా కొందరు వ్యక్తులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొనగా అది జీర్ణించుకోలేని రాయల నాగేశ్వరావు చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా ఖండించారు. సొంత పార్టీలో ఉంటూ అధిష్టానం పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయన విమర్శించడం తగదని అని అన్నారు సొంత పార్టీలో ఉంటూ పార్టీ ప్రయోజనాలను దృష్టి పెట్టుకోవాలి గాని పదవుల కోసం ఆశించే వారికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు దూరంగా ఉంటుందని రాయల నాగేశ్వరావు సొంత ప్రయోజనాల కోసం వివిధ పార్టీలు మారుకుంటూ వచ్చారని సొంత తండ్రి సిపిఎం పార్టీలో ఉంటూ తండ్రిని పార్టీ మార్పించలేని వ్యక్తి ఇంకొకరిపై విమర్శలు చేయడం తగదని విమర్శించారు. ఎవరెన్ని కుట్రలు పడిన పాలేరులో అధిష్టానం నిర్ణయించిన వ్యక్తి గెలుపు నల్లేరు మీద నడకే పాలేరు గడ్డ కాంగ్రెస్ అడ్డ అని నిరూపించిన పాలేరు ప్రజలు మళ్లీ నిరూపిస్తారని అన్నారు. తుమ్మలను విమర్శించే రాయల నాగేశ్వరావు ముందుగానే బిఆర్ఎస్ మంత్రితో కుమ్మక్కై హస్తం వీడి కార్ ఎక్కేందుకు సిద్ధంగా ఉన్నారని మాకు సమాచారం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, ఎర్రగడ్డ సర్పంచ్ గడ్డి కొప్పుల రాజు, జోగుల పాడు సర్పంచ్ నల్లబెల్లి లింగయ్య, అజ్మీర తండ సర్పంచ్ అజ్మీర రవి, ఖమ్మం మాజీ మార్కెట్ సభ్యులు గద్దల వెంకటయ్య, బీరోలు ఉప సర్పంచ్ మిరియాల విక్రమ్ రెడ్డి, గోళ్ళ లింగయ్య, అజ్మీర బాలాజీ, కొలిచలం వెంకటేశ్వర్లు, తాటికొండ కిరణ్, షేక్ గోరెమియ, గుంతేటి వెంకటేశ్వర్లు, ఉడుగు ఉపేందర్, షేక్ నజీర్, గద్దల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# విజయభేరి బహిరంగ సభ హామీలతో కాంగ్రెస్

- **అధికారంలోకి రావడం ఖాయం..**
- **నర్సాపురంలో 6, గ్యారెంటీ పథకాల కార్డులను ప్రారంభించిన CWC వైద్యనాథం..**
- **డీసీసీ ప్రెసిడెంట్ కేతావత్ శంకర్ నాయక్.**

**మిర్యాలగూడ, విశాల భారతి :** కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభలో సోనియా గాంధీ ప్రకటించిన 6, గ్యారెంటీ సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లి విజయవంతం చేయాలని CWC మెంబర్ వైద్యనాథం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు సోమవారం దామరచర్ల మండలం నర్సాపురం గ్రామంలో నిన్న జరిగిన విజయభేరి బహిరంగ సభలో తెలంగాణ తల్లి సోనియమ్మ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల కార్డులను డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ తో ఫోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి తో కరపత్రాలను పంపిణీ చేసి ప్రచారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోని ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ హామీలను ప్రజలకు వివరిస్తే తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా అధికారంలోనికి వస్తుందని అన్నారు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టి దొంగల ముఠాను తరిమి కొట్టాలన్నారు సీఎం కేసీఆర్ మోసపూరిత హామీలతో పాలన సాగిస్తూ ప్రజల ఇబ్బందులకు గురి చేస్తున్నాడని విమర్శించారు కర్ణాటక ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఏ విధంగా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయో తెలంగాణలో కూడా అదే విధంగా కచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు .

ఈ కార్యక్రమంలో జిల్లా కిషన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, పీసీసీ మెంబర్ చిరుమర్తి కృష్ణయ్య, మండల పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, రమావత్ బాలు, కాంత రెడ్డి, సైదులు, పొదిల శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అర్జున్, ఎంపీటీసీల ఫ్లోర్ లీడర్ బెజ్జం సాయి, సలీం ఎన్ఎస్‌యూఐ లీడర్ ఆరిఫ్, సదాం హట్టియ , ఆనంద్, శివ, చరణ్, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటాం



**పార్టీ రాష్ట్ర నాయకుడు మందుల సామేలు**

**శాలిగౌరారం, విశాలభారతి :** శాలిగౌరారం మండలం తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన లక్ష్మయ్య ఇటీవల ఓపెన్ హార్ట్ సర్జరీ చేసుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మందుల హామీలు మంగళవారం తక్కెళ్ళపాడు లోని లక్ష్మయ్యను పరామర్శించి ఆరోగ్య యోగ క్షేమాలను అడిగి తెలుసుకుని అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం 'దైద'

నకిరేకల్, విశాలభారతి : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక మెజార్టీతో గెలిచి ప్రభుత్వ ఏర్పాటు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ దైద రవీందర్ అన్నారు. నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో చీమలగడ్డ 5వ వార్డులో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే 6 గ్యారెంటీ పథకాల గురించి మహిళలకు , ప్రజలకు వివరిస్తు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పథకాలు తెలంగాణ ప్రజల మనసుకు హత్తుకొనేలా ఉన్నాయని కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలు తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని కాంగ్రెస్ పార్టీ చెప్తే చేసే పార్టీ అని రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి 6 గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి, 7వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతల శ్రీనివాస్ యాదవ్, యం.డి యూసుఫ్, అబ్దుల్ మజీద్, చెరుపల్లి సైదులు , దీకొండ ధనమ్మ, వంటెపాక ప్రసాద్, పశుపతి, మల్లయ్య, రఘుపతి, పందిరి సతీష్, భిక్షపతి , శ్రీను , నాగమ్మ , లింగయ్య, మార్కండేయ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## షీ టీమ్స్, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**నడిగూడెం, విశాలభారతి:** విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ఎం ఏడుకొండలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు షీ టీమ్ ద్వారా సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ జిల్లా ఎస్పీ యస్ రాజేంద్ర ప్రసాద్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ మేక నాగేశ్వరరావు, షీ టీమ్ ఇన్చార్జి సూర్యాపేట డిఎస్పి పరికె నాగభూషణం ఆధ్వర్యంలో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ కళాబృందం చేత షీ టీమ్స్, మహిళల భద్రత రక్షణ,100 డైల్, సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాలు, భరోసా సెంటర్, టోల్ ఫ్రీ నెంబర్ 1930, సెల్ ఫోన్ వలన కలిగే అనర్ధాలు, చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను ఆట, పాటల ద్వారా విద్యార్థినిలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట షీటీం ఇంచార్జ ఏ ఎస్ ఐ పాండు నాయక్, షీటీమ్స్ మహిళా కానిస్టేబుల్ సాయి జ్యోతి,కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ వెంకటరమణ, స్టేషన్ సిబ్బంది ఏఎస్ఐ జగన్మోహన్, మహిళా హెడ్ కానిస్టేబుల్ లావణ్య, కానిస్టేబుల్ సక్రు,కళా బృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, చారి, కృష్ణ, నాగార్జున,విద్యార్థిని లు తదితరులు పాల్గొన్నారు.



## డోర్నకల్ లో దొరల ఆధిపత్య పార్టీలను అంతం చేస్తాం

**బీఎస్పీ మహిళ జిల్లా కన్వీనర్ గుగులోత్ పార్వతి రమేశ్ నాయక్**

**మహబూబాబాద్/మరిపెడ, విశాల భారతి:** డోర్నకల్ నియోజకవర్గం లో దొరల అధిపత్య పార్టీలను అంతం చేసి బహుజనులకు రాజ్యాధికారం తెస్తామని బహుజన్ సమాజ్ పార్టీ మహబూబాబాద్ జిల్లా మహిళ కన్వీనర్ గుగులోత్ పార్వతి రమేష్ నాయక్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ అసెంబ్లీ మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలొ బిఎస్పీ మొదటి పది హామీల గోడపత్రిక ను ఆవిష్కరించారు. అనంతరం ఈసందర్భంగా పార్వతి రమేష్ నాయక్ మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గం తర, తరాలుగా దొరలు, వారి బినామీ పాలకులే పరిపాలనలో ఉంటున్నారని అధికారంలో పార్టీలు మారుతున్నాయే తప్ప దొరలు, దొరల బినామీ పాలకులు మారడంలేదని వారి అధిపత్యంలో బహుజనులు బంధింపబడి ఎలాంటి అభివృద్ధి నోచుకోకుండ తీవ్ర వివక్షకు గురయ్యారని ఇక గడీల పాలనను బిఎస్పీ ఆధ్వర్యంలో బుస్తాపీతం చేస్తామని అన్నారు. బిఎస్పీ ముఖ్యమంత్రి అభ్యర్థి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, నాయకత్వంలో తెలంగాణ లో బహుజనులకు రాజ్యాధికారం తెచ్చి అధికారంలో బహుజనులందరికి వాటా కల్పిస్తామని బహుజనులందరు బిఎస్పీ తొ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా ఇంచార్జ్ లు తేజావత్ అభినాయక్, ఎల్ విజయ్ కాంత్, జిల్లా ఉపాధ్యక్షులు తగరం నాగన్న, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఐతం ఉపేందర్, జిల్లా కార్యదర్శి, డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ ఐనాల పరశురాములు, జిల్లా ఇసి మెంబర్ ఎడ్ల శ్రీను, బిఎస్పీ కార్మిక విభాగం జిల్లా కార్యదర్శి ఏడెల్లి అఖిల్ డోర్నకల్ అసెంబ్లీ అధ్యక్షులు భాషిపంగు మహేందర్, మరిపెడ మండల అధ్యక్ష, కార్యదర్శులు జినక కృష్ణమూర్తి, గుగులోత్ బాసునాయక్, నాయకులు కోర్ని సురేష్, జినక వీరయ్య పాల్గొన్నారు.




## చిన్న కొండూరులో పర్యటించిన ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

**చౌటుప్పల్ రూరల్, విశాల భారతి :** చౌటుప్పల్ మండలంలోని చిన్న కొండూరు గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పర్యటించారు. గ్రామంలోని వివిధ కాలనీల్లో గల సమస్యలు అధికారులతో కలిసి పరిశీలించారు. అతి త్వరలోనే రిపేర్లు చేపడతానని ఆ గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గిరి కటి నిరంజన్ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు చెక్క శ్రీనివాస్ వార్డు సభ్యులు బోయిని నర్సింహ బండ్ల భాగ్యమ్మ దోర్నాల సత్తిబాబు మండల సోషల్ మీడియా అధ్యక్షులు కనుకుర్తి శివకుమార్ గ్రామ సీనియర్ నాయకులు గరిసె జంగయ్య గ్రామ ఉపాధ్యక్షుడు దోర్నాల నరేష్ మండల సోషల్ మీడియా కో కన్వీనర్ బండ్ల మధు చెక్క శివ గ్రామానికి సంబంధించిన కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్యాంక్ లోన్ల పేరుతో గోల్‌మాల్..!








- **రైతుల సొమ్ము కాజేసిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధి**
- **ఇది చాలదన్నట్టు అనర్హులకు దళిత బంధు శాంక్షన్**
- **ప్రశ్నిస్తే దాడులు, అక్రమంగా కేసులు నమోదు**
- **అధికార అండతో సర్పంచ్ ఇష్టారాజ్యం**
- **న్యాయం చేయాలని గ్రామస్తులు, రైతుల డిమాండ్**

**శాలిగౌరారం, విశాల భారతి :** తుంగతుర్తి నియోజకవర్గం శాలిగౌరారం మండలంలోని ఊట్కూర్ సర్పంచ్‌రైతులకు బ్యాంకు లోన్లు ఇపిస్తానని మోసం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన రైతులు తమ సర్పంచ్‌అని బ్యాంక్‌లోన్‌ఇప్పించాలని ఆశ్రయించగా, అదే అదునుగా తీసుకున్న ఆయన చదువురాని, అమాకులమైన తమను నమ్మించి నట్టేటా ముంచారని బాధితులు ఆరోపిస్తున్నారు. తమకు జరిగిన నష్టాన్ని ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక దిక్కుతోచని స్థితిలో పడ్డామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**చనిపోయిన వారి పేరుమీద లోన్..**

గ్రామంలో 2013లో చనిపోయిన వ్యక్తి పేరు మీద 2015లో లోన్‌తీసుకుని తమ కుటుంబానికి రోడ్డుపాలు చేశారని ఇటీవల ఓ కుటుంబం సాక్ష్యాధారాలతో సహా ఆరోపించింది. పైగా మాఫీ అవుతుంది అని బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చి సొమ్ము కాజేశాడని వారు వాపోయారు. కానీ ఆ సొమ్ముని మొత్తం వడ్డీ అసలు కలిపి చెల్లించాలని బ్యాంక్ అధికారులు హెచ్చరించడంతో.. సదరు బాధితులు ఇటీవల మీడియాకు చెప్పి లబోదిబో మంటూ వాపోయిన విషయం తెలిసిందే. దీంతో సదరు సర్పంచ్‌లీలలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి. బ్యాంక్ లోన్ల పేరుతో రైతుల సొమ్మును కాజేశారని గ్రామంలో విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఈ అక్రమార్కుడి ఆగడాలను వివరిస్తూ బాధితులు పోలీస్ అధికారులకు కంప్లైంట్‌చేసినా.. ఆయనకున్న అధికార అండతో పోలీసులను కూడా మేనేజ్ చేసుకుంటూ ఎలాంటి చర్యలు లేకుండా యథేచ్ఛగా తిరుగుతున్నారని గ్రామానికి చెందిన రైతు సంఘం నాయకులు వాపోతున్నారు. రైతుల నిరక్షరాస్యత, అమాయకత్వమే ఆసరాగా బ్యాంక్‌ఆఫీసర్లతో మిలాఖత్ అయ్యి వారి పేర్లపై లక్షల్లో లోన్లు తీసి, ఇరవై, ముప్పై వేల రూపాయలు వారి చేతిలో పెట్టారని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ రుణమాఫీ నేపథ్యంలో బ్యాంకులకు వెళ్లిన రైతులు తమ పేరుమీద ఉన్న లోన్‌చూసి మోసపోయామని లబోదిబో మంటున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే దాడులు చేయించి, అక్రమ కేసులు ఉల్టా అక్రమ తమపైనే అక్రమ కేసులు బనాయిస్తునారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఆగడాలను ప్రశ్నించిన యువతపై దాడులు**

ఇటీవల గ్రామంలో రోడ్డుకి పోసే మట్టిని తన సొంత అవసరాలకు వాడుతుండగా, ఇదేమిటని ప్రశ్నించినందుకు సర్పంచ్ అనుచరులతో వారిని చితకబాది ఉల్టా తనను దూషించారని ఎస్సీ ,ఎస్టీ కేసు పెట్టించాడని పలువురు యువకులు వాపోతున్నారు. ఎస్సీ వర్గానికి సదరు సర్పంచ్ బీసీలు ప్రశ్నిస్తే, బీసీలలోని కొంతమంది బీఆర్ ఎస్ అధికార పార్టీ నాయకులను అక్రమ సాక్ష్యాలు గా చేర్చి ప్రశ్నించిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయించి తాను చేసే అవినీతి అక్రమాలు, బ్యాంకు లోన్ల పేరిట సొమ్మును కాజేస్తున్నటువంటి వాటిని ప్రశ్నించకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నటువంటి సంఘటనలు అనేకం చోటు చేసుకుంటున్నాయని పలువురు వాపోయారు. ఆ ప్రజాప్రతినిధి చేస్తున్న అక్రమాలు ,అన్యాయల పైన సంబంధిత ఎమ్మెల్యే గాని , ఎస్పీ, కలెక్టర్ స్పందించి బాధితులకు న్యాయం చేయాలని ఉట్కూరు గ్రామానికి చెందిన బాధితులు ,ప్రజలు కోరుతున్నారు.

**దళితబంధులోనూ ఇష్టారాజ్యం..**

రైతులను దోచుకున్న సొమ్ము చాలదన్నట్టుగా ఆయన కుటుంబంలోనూ సైతం దళిత బందును పెట్టుకున్నారని సంక్షేమ పథకాలు సైతం వారి కుటుంబ సభ్యులకి అందుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఎవరు ఎక్కడ ఏమి ప్రశ్నించిన ఆ ముఠా వాళ్లపై దాడులు చేస్తుందన్న ధైర్యంతో పాటు అధికారం పార్టీలో కొనసాగుతుండడంతో అధికారులంతా కూడా తాము చెప్పినట్లుగానే వ్యవహరించడం జరుగుతుందన్న భావనతో బ్యాంకు లోన్ల పేరిట వందలాది మంది రైతులను ఒకరికి తెలియకుండా ఒకరిని మోసం చేసి సొమ్మును కూడా పెట్టుకున్నాడు. గ్రామంలోని ఓ రైతును మోసం చేయగా తాను గట్టిగా ప్రశ్నించడంతో తప్పు ఒప్పుకొని ఆయన కాళ్లను పట్టుకుని క్షమించమని అడిగి , రైతు నుంచి కాల్ చేసిన సొమ్మును తిరిగి రైతుకు ఇచ్చినట్లు రైతు తెలిపారు . పేద దళిత కుటుంబానికి చెందిన రైతుకు నలుగురు ఆడబిడ్డలే, ఆడబిడ్డలను సాదడంతో పాటు వారి పెండ్లిలను చేయడంలో ఆ రైతు అప్పుల పాలయ్యాడు. ఇంతలోనే ఈ మోసం జరిగే సరికి సన్నకారు రైతు నిత్యం కష్టజీవిగా జీవిస్తున్నటువంటి ఆయనను సైతం ఆ ప్రజాప్రతినిధి మోసం చేసి ఆ కుటుంబాన్ని అయోమయంలో పడేశాడు. ఆధారాలు ఉన్నప్పటికీ తెలియదు అన్నట్టుగా కాలయాపన చేస్తూ గ్రామ పెద్దల సమక్షంలో మాట్లాడినప్పటికీ వినకుండా అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఆ కుటుంబాన్ని అష్ట కష్టాలు పెడుతున్నట్లు ఆ రైతు కుటుంబ సభ్యులు వారి గాధను వెళ్లబుచ్చుకున్నారు. అర్హులైన దళితులకు దళిత బందు పెట్టడంతో పాటు రైతుల వద్ద తీసుకున్నటువంటి రుణాల రూపంలోని సొమ్మును తిరిగి వారికి చెల్లించి రైతులకు న్యాయం చేసే విధంగా అధికారులు స్పందించి సమగ్రమైన విచారణ జరిపించాలని ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడుతున్న ఆ ప్రజాప్రతినిధిని అధికార బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని పలువురు మూకుమ్మడిగా డిమాండ్ చేస్తున్నారు.

**అధికార పార్టీకి బుద్ధి చెబుతామని శపథం**

ఆ ప్రజా ప్రతినిధి మూలంగా నష్టపోయిన బాధితులకు న్యాయం చేయకపోతే రానున్న ఎన్నికల్లో ప్రజలు అధికార పార్టీకి తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పకనే చెబుతున్నారు. ఆ ప్రజాప్రతినిధి చర్యలతో గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో నష్టం వాటిల్లే అవకాశము ఉందని స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు వాపోతున్నారు. అక్రమాలకు హద్దు అదుపు లేకుండా అధికారులను పక్క దారి పట్టించి ఇష్టాను రాజ్యంగా వ్యవహరిస్తున్న ఆ బిఆర్ ఎస్ ప్రజాప్రతినిధి తీరు ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. బిఆర్ఎస్ నియోజకవర్గ పెద్దలు ఆ బిఆర్ ఎస్ ప్రజా ప్రతినిధి పై చర్యలు తీసుకోవాలని బాధితులతో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు వేడుకుంటున్నారు.

## శనిదోశ నివారణ గణపతిగా స్వామి దర్శనం

**డ్రై ఫ్రూట్స్ తో వినాయకుడికి అలంకరణ**



**చిట్యాల, విశాల భారతి:** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయకుడు శనిదోశ నివారణ ఆరోగ్య గణపతిగా భక్తులకి దర్శనం ఇచ్చాడు. విగ్రహానికి ఆలయ పురోహితుడు కృష్ణమాచార్య లు ప్రత్యేకంగా డ్రై ఫ్రూట్స్ తో అలంకరణ వేసి పూజ లు నిర్వహించారు. డ్రై ఫ్రూట్స్ తో వినాయకుడిని అలంకరించడం తో భక్తులు ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పూజారి మాట్లాడుతూ శని దోష నివారణ ఆరోగ్య గణపతి గా భక్తులకు దర్శనం ఇచ్చిన స్వామివారు అందరికీ ఆయుఆరోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.



## సూర్యాపేట పోలీసులు ప్రణాళికతో పనిచేయాలి

**వీడియో కాన్ఫరెన్స్ లో డీజీపీ అంజనీకుమార్‌ఆదేశం**

**సూర్యాపేట ,విశాల భారతి :** జిల్లా పోలీసులు పక్కా ప్రణళికతో పనిచేయాలని డీజీపీ అంజనీ కుమార్‌అన్నారు. మంగళవారం జిల్లాల పోలీస్ అధికారులతో నెలవారి సమీక్షా సమావేశాన్ని వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా నిర్వహించడం జరిగినది. కేసుల నమోదు, కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసులు, సైబర్ నేరాలు, ఎన్నికల సన్నాహం, నేషనల్ లోక్ అదాలత్ నిర్వహణ, కమ్యూనిటీ కార్యక్రమాలు, పోలీసు పని విభాగాల నిర్వహణ మొదలగు పలు అంశాల గురించి డిజిపి సమీక్షించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా పోలీస్ కార్యాలయం నుండి ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఐపీఎస్, అదనపు ఎస్పీ నాగేశ్వరరావు హాజరైనారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తూ రాష్ట్ర పోలీస్ శాఖలో నిర్వహిస్తున్న పోలీస్ ఫంక్షనల్ వర్టికల్స్ (పోలీస్ పని విభాగాలు) నందు ప్రతి నెలా ప్రతిభను కొనసాగిస్తూ 9 విభాగాల్లో రాష్ట్రంలో జిల్లా గ్రీన్ జోన్ లో కొనసాగుతుందని డిజిపి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ ఐపీఎస్ మాట్లాడుతూ ముందస్తు ప్రణాళికతో పని చేస్తూ ముందుకు వెళ్తున్నామని డిజిపి కి వివరించారు. పని విభాగాల నిర్వహణను కొనసాగిస్తామని అన్ని విభాగాలలో ప్రథమ స్థానంలో నిలిచే విధంగా జిల్లా పోలీస్ శాఖ మరింత ప్రణాళికతో పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్ర డిజిపి ఆధ్వర్యంలో పని విభాగాలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తున్నామని పోలీస్ స్టేషన్ నందు కేసులు, దస్త్రాలు పెండింగ్ లేకుండా పనిచేస్తున్నామని అన్నారు. సిబ్బంది ఎప్పటికప్పుడు శిక్షణ పొందుతూ నాణ్యతతో కూడిన పారదర్శకమైన సేవలందిస్తున్నారని, బాగా పనిచేస్తున్నారని ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు. గత సంవత్సరకాలంగా పలు పోలీసు పని విభాగాల్లో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని, ఈసారి పది పనివిభాగాల నందు ప్రథమ స్థానంలో ఉండడం సిబ్బంది పనితీరుకు నిదర్శనమని అన్నారు. అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, కోదాడ డిఎస్పి ప్రకాష్, సైబర్ క్రైమ్ డి.ఎస్.పి శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజేష్, ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ మహేష్, సిఐ లు, ఎస్ ఐ లు సిబ్బంది ఉన్నారు.



## 'పునీత అన్నమ్మ' సాంఘిక సేవా సంస్థ లీడర్స్ ట్రైనింగ్

**మఠంపల్లి, విశాల భారతి :** లీడర్స్ కు ట్రైనింగ్ ను నిర్వహించిన సంస్థ డైరెక్టర్ సిస్టర్ గొలమారి జ్యోతి స్థానిక మఠంపల్లి మండల కేంద్రంలో సెయింట్ ఆన్స్ పాఠశాలలో పునీత అన్నమ్మ సాంఘిక సేవా సంస్థ వారు వారి సంస్థలోని 105 మంది లీడర్స్కు ట్రైనింగ్ ప్రోగ్రామ్ ని నిర్వహించడం జరిగింది. ఈ ప్రోగ్రాం కి ముఖ్యఅతిథిగా సంస్థ డైరెక్టర్ సిస్టర్ జ్యోతి పాల్గొనడం జరిగింది. తదనంతరం వారు మాట్లాడుతూ ఈ పునీత అన్నమ్మ సాంఘిక సేవా సంస్థ 1995 వ సంవత్సరం లో ఏర్పాటు చేశామని. ఈ సేవా సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం అనాధ పిల్లలకు చేయూతనిచ్చి, వృద్ధులకు అండగా నిలుస్తూ నిరుపేదలకు చేయూతనిస్తూ ముందుకు సాగటం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంలో గ్రూప్ లీడర్లకు వారు సమాజంలో ఏ విధంగా ముందుకు పోవాలని, నాయకత్వపు లక్షణాలను ఎలా అభివృద్ధి చేసుకోవాలని, వారి యొక్క స్కిల్ డెవలప్మెంట్ ను అభివృద్ధి చేసుకుంటూ ఏ విధంగా నిరుపేదలకు సహాయ సహకారాలను అందించాలో ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంలో సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంచార్జి సిస్టర్ స్వర్ణ, మఠంపల్లి ఇంచార్జి సిస్టర్ రూబీ, కోఆర్డినేటర్స్ రాణి, మేరీ, తదితరులు పాల్గొన్నారు.




## 'పార్లమెంట్ సమావేశాల్లో నే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి'

**దేవరుప్పుల, విశాల భారతి:** ఈ పార్లమెంట్ సమావేశంలో బిజెపి ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఎస్సీ ఉపకులాలకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేశం గౌడ్ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మండల అధ్యక్షుడు పడమటింటి నర్సింహ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులకు మంగళవారం ఆయన సంఘీభావం తెలుపుతూ మద్దతు పలికారు.ఈ సందర్భంగా బస్వ మల్లేశం మాట్లాడుతూ ఏండ్లు గడిచిన ప్రభుత్వాలు మారిన ఇప్పటి వరకు ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టకపోవడం సిగ్గుచేటని.. గత కొన్ని సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న నాయకులు అమరులయ్యారని.. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి సెప్టెంబర్ 19 నుండి 22 వ తేదీ వరకు జరిగే పార్లమెంటు సమావేశాలలో ఏబిసిడి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొంగరి రాములు, గొడుగు మల్లికార్జున్, జేరిపోతుల కిష్టయ్య, వార్డు సభ్యులు, తెలంగాణ ఉద్యమకారుడు చింత పరిశురాములు, ఉప్పుల నర్సయ్య, ఉప్పుల రవి,జోగు జానీ, మనుగూరు మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో కొలువుదీరిన గణనాథులు

**సైదాపూర్, విశాల భారతి:** మండలంలోని అన్నిగ్రామాల్లో అతి పెద్ద భారీ గణనాథుణ్ణి ఏర్పాటు చేశారు. సోమారం బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో, వెన్కేపెల్లి, సైదాపూర్, వెన్నెంపెల్లి ఎగ్లాస్పూర్, రాయికల్ ఘన్పూర్ తదితర గ్రామాలలో కుల సంఘాలు యూత్ ఆధ్వర్యంలో వినాయకుడిని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సోమరం సర్పంచ్ పైడిమల్ల సుశీల తిరుపతి గౌడ్, వెన్కేపల్లి సర్పంచ్ కొండ గణేష్, వెన్నంపల్లి సర్పంచ్ అబ్బిడి పద్మా రవీందర్ రెడ్డి, లక్ష్మన్నపల్లి సర్పంచ్ కాగిత రాములు, యూత్ సభ్యులు పైడిమల్ల తిరుపతి గౌడ్, సదానందం, వేణుగోపాల్, రాజబాబు, సదానందం, మహేందర్, కుమార్, రమేష్, తిరుపతి, భరద్వాజ, అగస్త్య, తరుణ్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే మద్దతుతో ఏర్పడిన ఫోరమే చలామణిగా గుర్తింపు

- సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కాయిత రాములు

**సైదాపూర్, విశాల భారతి:** సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ఆదివారం రాత్రి మెజార్టీ సర్పంచులు తనను ఎన్నుకున్నారని.. తమ నాయకుడు శాసనసభ్యులు ఓడితల సతీష్ కుమార్ ఆశీస్సులు, మద్దతుతో సర్పంచులు ఫోరం అధ్యక్షుడిగా తనను ఎన్నుకున్నారని సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో కాయిత రాములు వెల్లడించారు. ప్రశాంత మండలంగా గుర్తింపు పొందిన సైదాపూర్ ప్రాంతంలో వ్యక్తిగత రాజకీయాల కోసం పార్టీ పరువును ఎమ్మెల్యే ఇమేజ్ను దెబ్బతీసే చర్యలకు ఏ ఒక్కరు పాల్పడవద్దని రాములు కోరారు. ఒక్కరోజు కూడా ప్రజా సమస్యలపై సహచర సర్పంచ్లు ఎదుర్కొంటున్న అవస్థలపై దృష్టి పెట్టని వారంతా కలిసి డబ్బు రాజకీయాలకు, గ్రూపు తగాదాలకు తెరతీస్తున్న విషయాలను ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారని రాములు అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో రాబోయే రెండు మూడు రోజుల్లో పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ప్రకటించడం జరుగుతుందని తన సారథ్యంలో ఏర్పడిన ఫోరంనకు ఎమ్మెల్యేతో పాటు మండల ప్రజలు, యువకులు, మద్దతు తెలపడం హర్షనీయమని రాములు పేర్కొన్నారు. మొన్నటి వరకు సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా పనిచేసిన చంద శ్రీనివాసును ఎందుకు తొలగించవలసి వచ్చిందో బహిరంగంగా ప్రకటించాలని వర్గ రాజకీయాలకు తెరతీసిన నేతలకు కాయిత రాములు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు రిటైర్డ్ టీచర్ గొల్లపల్లి కనకయ్య, సింగల్ విండో డైరెక్టర్ దోనపాటి రామ్ రెడ్డి, యూత్ నాయకులు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## సర్పంచ్ల ఫోరం మండల కమిటీ ఎన్నిక

**సైదాపూర్, విశాల భారతి:** సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు చంద శ్రీనివాస్ సర్పంచులకు సహకరించక పోవడంతో ఆయనను తొలగించి ఆ స్థానంలో వెంకేపల్లి సర్పంచ్ కొండ గణేష్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో సోమవారం వెన్కేపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆదేశాల మేరకు సైదాపూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా కొండ గణేష్ ను మండల సర్పంచుల ఫోరం పాలకవర్గం ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా గాజర్ల సదానందం, (గుజ్జులపల్లి సర్పంచ్), గుండేటి సునీత రాణి(ఎల్లంపల్లి సర్పంచ్), ప్రధాన కార్యదర్శి మ్యాకల శిరీష, ముకుందరెడ్డి(ఎలబోతరం సర్పంచ్), కోశాధికారి బొడిగ పద్మజ, కొమురయ్య(వెంకటేశ్వరపల్లి సర్పంచ్), కార్యదర్శులు చింత లత, కుమారస్వామి(గోడిశాల సర్పంచ్), ఎనుగుల అయిలయ్య ( సర్వాయి పేట సర్పంచ్), కార్యవర్గ సభ్యులు మిడ్డిదొడ్డి సరిత రమేష్ (నల్లరామయ్యపల్లి సర్పంచ్), కొత్త రాజిరెడ్డి ( ఎక్లాస్ పూర్ సర్పంచ్), తొంట కాంతమ్మ (జాగిరిపల్లి సర్పంచ్), బర్మావత్ అక్షయ శ్రీనివాస్( రాయికల్ తండా సర్పంచ్), ఆవునూరి పాపయ్య (ఆరెపల్లి సర్పంచ్), అబిడి పద్మ రవీందర్ రెడ్డి(వెన్నంపల్లి సర్పంచ్), కందుల విజయ నారాయణ రెడ్డి(రాములపల్లి సర్పంచ్), బత్తుల కొమురయ్య (పెర్కపల్లి సర్పంచ్)లు ఎన్నిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పాలోన్నారు.



## దైవదర్శనాలకు వెళ్లిన భక్తులు

**ఆర్మూర్, విశాల భారతి:** మంగళవారం మాక్లూర్ మండలం గుంజలి గ్రామానికి చెందిన గ్రామస్తులు యాదగిరిగుట్ట దర్శనానికి వెళ్లారు. దర్శనానికి ముందు ఆర్మూర్ పట్టణంలోని సిద్దుల గుట్ట పైకి వెళ్లి దర్శనం చేసుకున్నారు. గ్రామస్తుల దర్శనం కోసం ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఉచితంగా బస్సులు ఏర్పాటు చేశారు. దర్శన భాగ్యం కల్పించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా పరిటాల రవి

- రాష్ట్ర అధ్యక్షుడు సింగం సత్తయ్య గౌడ్



**రామన్నపేట, విశాల భారతి :** 'సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం' జిల్లా అధ్యక్షుడిగా తాను నియామకమైనట్లు పరిటాల రవి ( కప్పల రవి) తెలిపారు. మంగళవారం రామన్నపేటలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు సింగం సత్తయ్య గౌడ్ ఆధ్వర్యంలో సంఘం వివిధ జిల్లాల కమిటీల నిర్మాణంలో భాగంగా తనను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని చెప్పారు. బుధవారం రామన్నపేట పరిటాల ఎస్టేట్ లో జరిగే రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు సత్తయ్య గౌడ్ నియామక పత్రం జారీ చేస్తారన్నారు. ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని మండలాల, గ్రామాల నుంచి గౌడ బంధువులు భారీ సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని సక్సెస్‌చేయాలని పరిటాల రవి పిలుపునిచ్చారు. తన నియామకానికి సహకరించిన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వీరగోని పెంటయ్య గౌడ్, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గనగాని(కలర్) సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర అధ్యక్షుడు సింగం సత్తయ్య గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మ్యాడగోని బుచ్చయ్య గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడూరి పరుషరాం గౌడ్, బుర్ర పరుశరాం గౌడ్, మంద వెంకన్న గౌడ్ లకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు శివకుమార్ గౌడ్, వీరమల్ల పరుశరాం గౌడ్, శ్రీను, కల్లూరు మహేశ్‌గౌడ్, తండు వెంకన్న గౌడ్, బాలగోని బాల నర్సింహ గౌడ్ పాల్గొన్నారు.



## మాదిగ ఉద్యోగులు 'చలో ఢిల్లీ' కి తరలి వెళ్లాలి

- ఎంఈఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు

**కోదాడ, విశాల భారతి:** ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించి మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలని మాదిగ ఉద్యోగ సమైక్య (ఎంఈఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు మాదిగ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని మున్సిపాలిటీ ఆవరణలో ఈ నెల 20న చేపట్టిన మాదిగ ఉద్యోగుల చలో ఢిల్లీకి రెండు తెలుగు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత 29 సంవత్సరాలుగా అనేక ఉద్యమాలు చేస్తున్నప్పటికీ గతంలో బిజెపి ప్రభుత్వం హామీ ఇచ్చి మరిచిపోయిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వర్గీకరణ చేసి తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. ఈ సందర్భంగా చలో ఢిల్లీకి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఏపూరి రాజు మాదిగ, ఎంఈఎఫ్ నాయకులు ఏపూరి గురుస్వామి, కుడుముల గోపి, కొమ్ము నాగేశ్వరరావు, ముస్కు బాబు, గంధం మాధవరావు, పగిడిపల్లి రాజు, బాల్గూరి హుస్సేన్, సంతోష్, లెనిన్, చిన్నపంగు వెంకటేశ్వర్లు, పిడమర్తి అంకులయ్యా, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు ఏపూరి సత్యరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## శివలీల'కు 'కాకతీయ నంది' పురస్కారం

- వరంగల్ లో ప్రదానం చేసిన కన్నతల్లి ఫౌండేషన్



**నల్లగొండ, విశాల భారతి:** నల్లగొండ జిల్లాలో కనగల్ మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవా కార్యకర్త, రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషియనర్ (ఆర్ఎంపీ) కంబాల 'శివలీల' నిర్వహించిన అనేక సేవా కార్యక్రమాలు ప్రముఖుల మన్ననలను సొంతం చేసుకుంటున్నాయి. సేవా రంగంలో ఇప్పటికే డజను కు పైగా అవార్డులను, పురస్కారాలను పొందిన ఆమెకు తాజాగా ప్రతిష్టాత్మక కాకతీయ నంది పురస్కారం వరించింది. వరంగల్ నగరంలోని 40వ డివిజన్ ఉర్సు ప్రాంతంలోని లవ్ లీ కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కన్నతల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండమీది రాజన్, ఇతర అతిథుల చేతుల మీదుగా కంబాల శివలీల కాకతీయ నంది పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సంద్భంగా ఆమె నిర్వర్తించిన అనేక సేవా కార్యక్రమాల గురించి కొండమీది రాజన్ మాట్లాడుతూ జనమైత్రీ ఫౌండేషన్ లో కీలక సభ్యురాలు, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఈసీ మెంబర్ గా వ్యహరిస్తున్న కంబాల శివలీల కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో అనేక కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.రక్తదానం శిబిరాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. నల్లగొండ జిల్లాలో 15 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు పంపిణీ చేశారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సొదరసోదరీమణులకు కిట్లను పంపిణీ చేశారు. ఎర్రటి మండుటెండల్లో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. చలివేంద్రాల్లో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదానం కార్యక్రమాల నిర్వహించి అభాగ్యులను అక్కున చేర్చుకొని ఆదరించారు. రక్తదానం శిబిరాలను నిర్వహించి ఆపదలో ఉన్న అనేక మంది పాలిట ప్రాణదాత అయ్యారు. ఆమె సేవా కార్యక్రమాలను గుర్తించిన పలు సంస్థలు ఆమెను డాక్టర్ అబ్దుల్ కలాం, సర్ధార్ వల్లభ్ భాయ్ పటేల్, పుడమి రత్న, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, సామాజిక సేవా రత్న, పుడమి రత్న, మహాత్మా జ్యోతి పూలే, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అవార్డు, జగ్జీవన్ రామ్ అవార్డు, ఉత్తమ ఆర్ఎంపీ అవార్డు, ఉత్తమ ఆర్ఎంపీ అవార్డు వంటి పురస్కారాలతో సత్కరించాయని అన్నారు. కంబాల శివలీలను మహిళామణులు ఆదర్శంగా తీసుకోవాలని ఆకాంక్షించారు.



## కొండంత అండను కోల్పోయిన 'ధర్మారం' ప్రజలు

**అడ్డగూడూర్, విశాల భారతి :** స్వచ్ఛంద సేవకురాలు రెడ్ క్రాస్ జిల్లా మాజీ డైరెక్టర్ గోవిందు తెరిసా అకాల మరణం పేదలకు నిస్సహాయులకు తీరని లోటు అని ధర్మారం గ్రామ ఉపసర్పంచ్ మేకల సుజాత జగన్ అన్నారు. అడ్డగూడూరు మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో పేదలకు గూడు కట్టించి దుప్పట్లు పంచి కుట్టుమిషన్లు నేర్పించి నిస్సహాయత స్థితిలో ఉన్న పేదలకు ఆర్థికంగా సహాయం చేస్తూ ప్రభుత్వం తరఫున కూడా ఎన్నో అవేర్నెస్ ప్రోగ్రాములను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించిన మాత గోవింద్ థెరిస్సా ధర్మారంలో ఉన్న నిరుపేదలు కొండంత ధైర్యం అనుకున్న పెద్ద దిక్కును కోల్పోయినారు. హైదరాబాదులో తన సొంత నివాసంలో స్వర్గస్తులైన మదర్ గోవిందు తెరిసా గారికి ఆత్మ శాంతి చేకూరాలని గోవింద్ తెరిసా పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ధర్మారం గ్రామ ఉపసర్పంచి సుజాత జగన్ గ్రామ పెద్దలు కత్తుల గంగయ్య కత్తుల శ్రీశైలం గ్రామ ప్రజలు . ధర్మారం గ్రామంలో గోవిందు తెరిసా మాత ఆత్మ శాంతి కలగాలని కొవ్వొత్తులు వెలిగించి శాంతి తెలిపారు.





## బిఆర్ఎస్ లో చేరిన వివిధ పార్టీల నాయకులు

**ఆమనగల్లు, విశాల భారతి:** దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తుండడంతో ప్రతిపక్షాల నాయకులు పెద్ద ఎత్తున గులాబీ తీర్థం గుచ్చుకుంటున్నారని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం ఆమనగల్లు మున్సిపల్ కేంద్రంలో 6వ వార్డ్ గుర్రంగుట్ట కాలనీకి చెందిన ప్రతిపక్ష పార్టీల నాయకులకు సుమారు 200మందికి ఎమ్మెల్యే జయపాల్ యాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సీఎం కేసీఆర్ రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు, కేసీఆర్ కిట్టు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, బీసీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అనురాధ, వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ కమాటం రాధమ్మ వెంకటయ్య, రైతు అధ్యక్షులు నిట్ట నారాయణ, మున్సిపాలిటీ బిఆర్ఎస్ అధ్యక్షులు పత్య నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్ గౌడ్, మైనారిటీ నాయకులు ఖలీల్, నాయకులు శంకర్, రామకృష్ణ పూసల భాస్కర్, సాయిలు, వెంకటేష్, అల్లాజీ తదితరులు పాల్గొన్నారు.



## కొలువైన విఘ్నేశ్వరులు

- గణేశ్ నవరాత్రోత్సవాలు షురూ
- పూజలందుకుంటున్న ఏకదంతుడు
- వాడవాడలా విగ్రహాల ఏర్పాటు

**ఆమనగల్లు, విశాల భారతి:** జై బోలో గణేష్‌మహారాజ్‌కి జై అంటూ వినాయక చవితి పర్వదిన వేడుకలను ఆమనగల్లు, కడ్తల్, తలకొండపల్లి, మాడ్గుల మండలాల్లో ఘనంగా నిర్వహించారు. పలు అసోసియేషన్ల ఆధ్వర్యంలో భారీ వినాయక విగ్రహాలను వివిధ కూడళ్ళలో ఏర్పాటు చేశారు. ఇదే విధంగా ప్రతి ఇంటిలో వినాయకచవితి వేడుకలు నిర్వహించారు. గణపతి నవరాత్రులను పురస్కరించుకుని మండపాల వద్ద ప్రత్యేక అలంకరణలు చేసి మండపంలో ఉత్సవ కమిటీల సభ్యులు గణనాథుడిని ప్రతిష్ఠించారు. వాడవాడలా ఏర్పాటుచేసిన మండపాల్లో వివిధ ప్రత్యేక ఆకృతుల్లో ఉన్న గణనాథుడి విగ్రహాలు భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించిన మండపాల్లో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు.



## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర

**ఆమనగల్లు, విశాల భారతి:** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, నేరాలను కట్టడి చేయవచ్చు అని ఆమనగల్లు ఎస్సై బలరాం నాయక్ అన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ అన్ని వార్డులలో సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ. 5లక్షలను చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, మున్సిపాలిటీ కమీషనర్ శ్యామ్ సుందర్, పాలకవర్గంతో కలిపి స్థానిక ఎస్ఐ బలరాం నాయక్ కు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. చైర్మన్ రాంపాల్ నాయక్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో శాంతిభద్రతలు అదుపులో ఉండుటకు విరాళము అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు లక్ష్మణ్, విజయ్ కృష్ణ, కృష్ణ యాదవ్, దివ్య శ్రీకాంత్, యాదమ్మ శ్రీశైలం, సుజాత రాములు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



# పాలేరు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

**తిరుమలయపాలెం, విశాల భారతి:** వైద్యరంగంలో అతి ఖర్చుతో కూడుకున్నది.. సామాన్య ప్రజలకు ఊహలకు అందని గుండె ఆపరేషన్ లాంటి వైద్యానికి సహకరించిన పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. తిరుమలయపాలెం మండల పరిధిలోని కాకరవాయి గ్రామానికి చెందిన షేక్ జిలాని కుమార్తె వహిమా బేగం (6), నాయుడుపేట గ్రామానికి చెందిన పెండ్ర సాయి కుమార్ కుమార్తె సాత్వికకు ఇటీవల కాలంలో హైదరాబాద్ అపోలో హాస్పటల్ లో గుండె ఆపరేషన్ జరిగింది. ఆ చిన్నారులను కందాల ఉపేందర్ రెడ్డి పరామర్శించారు. వైద్యులను వారి ఆరోగ్య పరిస్థితిల గురించి అడిగి తెలుసుకున్నారు. సహకారాలు అందించినందుకు చిన్నారుల తల్లిదండ్రులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు

# హైకమాండ్ బీసీలకు ప్రాధాన్యమివ్వాలి

- **కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్**



తొర్రూరు, విశాల భారతి: పదవుల పంపకాల్లో కాంగ్రెస్ నాయకత్వం బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలని కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షుడు మేరుగు మల్లేశం పేర్కొన్నారు. తొర్రూరు కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దీకొండ శ్రీనివాస్, మల్లేశం మాట్లాడుతూ.. కాంగ్రెస్ నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తన సామాజిక వర్గానికే అధిక ప్రాధాన్యమిచ్చి పార్టీలోని బీసీ నేతలను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. నియోజకవర్గంలో, తొర్రూరు మండలంలో బీసీలది మెజారిటీ వాటా అని, అత్యధికులైన బీసీ లను ఝాన్సీ రెడ్డి విస్మరించడం శోచనీయమన్నారు. గతంలో కాంగ్రెస్ అభ్యర్థి జంగా రాఘవరెడ్డి ఓటమికి కారకులైన నాయకులనే నమ్మి ముందుకు సాగుతుందని, అది ఆమెకు ప్రమాదంగా మారుతుందని తెలిపారు. పార్టీకి నియోజకవర్గ బాధ్యులు లేని సమయంలో తొర్రూరు మండలంలో ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టడంతో పాటు, పార్టీని క్షేత్రస్థాయిలో కాపాడటంలో మండల అధ్యక్షుడు చెవిటి సుధాకర్ చిత్తశుద్ధితో కృషి చేశారని గుర్తు చేశారు. ఝాన్సీ రెడ్డి వర్గంలో మండల అధ్యక్షునిగా చలామణి అయిన జక్కుల రామ్ రెడ్డి పార్టీకి ద్రోహం చేశాడని, ఖాళీ అయిన స్థలంలో సమర్థుడైన సదాకర్ ను మండల అధ్యక్షునిగా నియమించాలని డిమాండ్ చేశారు. అందరినీ కలుపుకొని పోతేనే కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు సాధ్యమని తెలిపారు. లేనిపక్షంలో గతి ఎన్నికల్లో ఎదురైనా చేదు అనుభవమే మరో మారు ఝాన్సీ రెడ్డికి ఎదురవుతుందని స్పష్టం చేశారు. చెవిటి సధాకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అభివృద్ధి కోసం, కార్యకర్తలను అధికార పార్టీలోకి వెళ్లకుండా కృషి చేశానని, తన కృషికి తగ్గ గుర్తింపు దక్కడం లేదని తెలిపారు. తాను బీసీ నేతను కావడం వల్లే ఝాన్సీ రెడ్డి తనను పట్టించుకోవడంలేదని తెలిపారు. పార్టీ కోసం జైలుకు సైతం వెళ్లానని గుర్తు చేశారు. మండల అధ్యక్షునిగా తనను నియమించేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని స్పష్టం చేశారు. సమావేశంలో పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు అలువాల సోమయ్య, సీనియర్ నాయకులు నల్లమాస సమ్మయ్య, కోటగిరి సుదర్శన్, మాచర్ల శ్రీనివాస్, ప్రతి కంఠం దేవేందర్ రాజు, బచ్చలి లక్ష్మణ్, రాంపల్లి రవి, బొలగాని శ్రీనివాస్, రాయిపల్లి రాజు, నలమాస వీరబాబు, మందపురి చంద్రమౌళి, గట్టు కొమురయ్య, నాయకులు ఎర్రబోయిన వెంకన్న, రాములు, నందా నాయక్, అబ్బాస్, శ్రీకాంత్, రంగయ్యలు పాల్గొన్నారు.



## బర్త్‌డే సందర్భంగా

# యువకుడి అవయవదాన ఒప్పందం

**నూగూరు వెంకటాపురం, విశాల భారతి**: మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త చిట్టెం టాకయ్య కుమారుడు చిట్టెం సాయికృష్ణ ఆయన బర్త్‌డే సందర్భంగా చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవయవదాన రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించారు.అవయవదాన రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆయన చేయడమే కాకుండా మండలంలోని 30 మంది యువకులతో చేయించి పలువురికి ఆదర్శంగా నిలిచారు.అవయవదాన రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేయుత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చేసినందుకు ఆసంస్థ ఛైర్మన్ చిడెం సాయి ప్రకాష్ చిట్టెం సాయికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా అవయవ దానంపై చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పలువురికి అవగాహన కల్పించారు.తను మరణించినా అవయవదానంతో తిరిగి ఇతరులకు పునర్జన్మనిస్తారని అన్నారు. కార్యక్రమంలో మడప నిఖిల్, గార్లపాటి క్రాంతి, రాజమహేంద్రవరపు అచ్యుత్, బేతంచర్ల నాగరాజు, గాందెర్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# గణపతి పూజలో పాల్గొన్న గుత్తా అమిత్ రెడ్డి

**చిట్యాల,విశాలభారతి:** శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి చిట్యాల పట్టణంలోని పలు వినాయక మండపాలలో పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ గూడెం కాలనీలోని యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న 27వ గణపతి ఏకాదశి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిష్టంగా ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అనంతరం మహిళలతో కాసేపు కోలాట కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, తెరటుపల్లి హనుమంతు, పొన్నం లక్ష్మయ్య,నాగరాజు, యువశక్తి యువజన సంఘం అధ్యక్షులు సిలివేరు శేఖర్,ఉపాధ్యక్షులు బెల్లం క్రాంతి కుమార్, సభ్యులు రిశ్వంత్, ప్రసాద్, ముస్తఫా, సాయి కిరణ్, సాయి, కాలనీ వాసులు పాల్గొన్నారు.




# స్టూడెంట్లు జీవన నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

- **జిల్లా జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్ విజయ కుమారి**

**తొర్రూరు, విశాల భారతి:** విద్యార్థులు జీవన నైపుణ్యాలు పెంపొందించుకోవాలని జిల్లా జెండర్ అండ్ ఈక్విటీ సమన్వయకర్త విజయ కుమారి తెలిపారు. తొర్రూరు పట్టణ కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో జీవన నైపుణ్యాలపై అవగాహన శిబిరం ప్రారంభమైంది. ఈనెల 25న శిబిరం ముగియనుంది. ముఖ్యఅతిథిగా హాజరైన జీఈసీఓ విజయ కుమారి మాట్లాడుతూ.. బాలికలకు కౌమార దశ ఎంతో ముఖ్యమని, ఈ దశలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ, ఆత్మస్థైర్యం అవసరమని తెలిపారు. విద్యా నైపుణ్యాలు పెంపొందించుకోవడంతోపాటు స్వీయ అవగాహన, తమను తాము తెలుసుకోవడం, భావోద్వేగాల నియంత్రణ, భావ వ్యక్తీకరణ వంటి అంశాలపై అవగాహన అవసరమన్నారు. విద్యార్థులు తీసుకునే నిర్ణయాల పర్యవసానాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి బొజ్జ శైలజ, ఆర్పీలు శ్రీదేవి, దుర్గాభవాని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సకాలంలో జీతాలు ఇవ్వండి సారూ..

- **మెషిన్ భగీరథ గ్రిడ్ కార్మికుల ఆవేదన**
- **లేబర్ యాక్ట్ ప్రకారం జీతాలు పెంచాలి**

**పాలేరు, విశాల భారతి :** మిషన్ భగీరథ గ్రిడ్ కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించడం లేదంటూ, ఎల్ అండ్ టి, యన్ సిసి కంపెనీలు కార్మికుల శ్రమను దోపిడి చేస్తున్నాయని అన్నారు. ఖమ్మం జిల్లా పాలేరు డివిజన్ సిగ్మెట్ లోని కార్మికులు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలగా బోనస్ ఇవ్వడం లేదంటూ, సకాలంలో జీతం చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ పెను భారం అవుతుందని వాపోయారు. జీవో నెంబర్ 60ప్రకారం స్కిల్డ్, సెమీ స్కిల్డ్ లో జీతాలు చెల్లించాలని అన్నారు. ప్రజలకు భగీరథ నీరు చేరవేర్చడంలో రేయి, పగలు తేడా లేకుండా శ్రమిస్తున్నామన్నారు. ప్రమాద భీమతో పాటు, టార్చ్, రెయిన్ కోటు, రక్షణ పరికరాలు అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు డివిజన్ కమిటీ సభ్యులు పల్ల మధుసూదన్, జక్కుల యాదగిరి రాష్ట్ర కమిటీ సభ్యులు, కమిటీ సభ్యులు బొంత నగేష్, వై అనిల్ రెడ్డి, గుర్రం రాజశేఖర్ రెడ్డి, శీలం రవి, గద్రా జైపాల్ రెడ్డి, కిషన్ పాల్గొన్నారు.



# న్యాయవాది పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

- **బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గాలి శ్రీనివాస్ నాయుడు**

**కోదాడ, విశాలభారతి:** సూర్యాపేట జిల్లా కేంద్రంలో న్యాయవాదులపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోదాడ బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గాలి శ్రీనివాస నాయుడు అన్నారు. మంగళవారం కోదాడ కోర్టు ఆవరణలో సూర్యాపేటలో న్యాయవాది మల్లయ్య అతని భార్యపై దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరుతూ విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల న్యావాదులపై పలు చోట్ల కొందరు దాడులు చేస్తున్నారని వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సాదు శరత్ బాబు, కోశాధికారి పాషా, చలం శ్రీధర్, వేల్పుల మోష, ఈదుల కృష్ణయ్య, నరసయ్య, ముల్క వెంకట్ రెడ్డి, రంగారావు, ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్‌నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

- **తుంగతుర్తి ఎస్సై ప్రవీణ్ కుమార్**



**తుంగతుర్తి, విశాల భారతి:** గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు తావివ్వకుండా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని తుంగతుర్తి ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. పోలీస్ స్టేషన్ లో ఏర్పడిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గణేష్ నవరాత్రుల సందర్భంగా తుంగతుర్తి మండల కేంద్రంతో పాటు, పరిసర ప్రాంత ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఉత్సవ కమిటీ వారు ఎలాంటి ఆటంకాలు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసుకొని మండపాలను పటిష్టంగా నిర్మాణం చేసి భక్తిశ్రద్ధలతో ఆ గణనాథుని పూజించాలని కోరారు. ముఖ్యంగా తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గత 30 సంవత్సరాలుగా కలిసికట్టుగా ఉత్సవాలను జరుపుకుంటుండగా ఇటీవల అంబేద్కర్ యువజన సంఘం రెండు కమిటీలుగా విడిపోయి ఎవరికివారు కమిటీలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. దీంతో ఎస్సీ కాలనీలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ వద్ద స్థలంలో ఇరు వర్గాల మధ్య జరిగిన విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో ఘర్షణ చోటు చేసుకోవడంతో సిబ్బందితో కలిసి తాము అక్కడికి వెళ్లి విచారిస్తుండగా కొందరు వ్యక్తులు వీడియోలు తీసి వైరల్ చేశారని అట్టి ఘర్షణకు రాజకీయ నాయకుల ప్రమేయం ఉన్నట్లు పోస్టులు పెట్టడం సరికాదన్నారు. ఈ విషయంలో రాజకీయ నాయకులకు ఎలాంటి ప్రమేయం లేదన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. తల్లిదండ్రులు యువకుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వారిని గొడవలకు దూరంగా ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# 'ఎర్రంరెడ్డి' పై ఝాన్సీ రెడ్డి వర్గీయుల ఆగ్రహం

- **మంత్రి 'ఎర్రబెల్లి'కి కోవర్ట్ గా మారాడంటూ నినాదాలు**

**తొర్రూరు, విశాల భారతి** : పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నేత ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డిపై టీపీసీసీ నాయకురాలు ఝాన్సీరెడ్డి వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయభేరి సభా వేదికగా కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంల ప్రచారాన్ని ప్రారంభించేందుకు తమిళనాడు సీఎల్పీ నేత సెల్వ పెరంతాంగై సోమవారం తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పాలకుర్తి నుంచి టికెట్ ఆశిస్తున్న టీపీసీసీ సభ్యురాలు ఝాన్సీరెడ్డి ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు అమ్మాపురం గ్రామానికి వచ్చిన మరో నేత ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి కూడా అక్కడకు రావడంతో ఝాన్సీరెడ్డి వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎర్రబెల్లి కోవర్ట్ తిరుపతి రెడ్డి అంటూ నినాదాలు చేశారు. ఝాన్సీ రెడ్డి వర్గీయులు పెద్ద సంఖ్యలో గుమిగూడడంతో చేసేదేమీ లేక ఎర్రం రెడ్డి అక్కడి నుంచి పలాయనం చిత్తగించారు.

# అనుమానాస్పదంగా మహిళ మృతి



**చిట్యాల,విశాలభారతి:** చిట్యాల పట్టణం సంతోష్ నగర్ కాలనీలో రేగులగడ్డ స్వాతి భర్త కుమారస్వామి లు గత కొంతకాలంగా నివాసం ఉంటున్నారు. ఏం జరిగిందో ఏమో తెలియదు గానీ మంగళవారం మధ్యాహ్నం సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో స్వాతి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. సమాచారం అందుకున్న సిఐ మహేష్, ఎస్ఐ రవి లు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే ఈ సంఘటనపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. నా కూతురు ఆత్మహత్య చేసుకునే అంత బాధలు ఏమీ లేవని భర్త మానసికంగా వేధించి హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నాడని మృతురాలి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మా ఇద్దరి మధ్య ఎలాంటి గొడవలు లేవని మధ్యాహ్నం ఇంటికి వచ్చి చూసేసరికి ఫ్యాన్ కి ఉరివేసుకొని వేలాడుతున్నదని మృతురాలి భర్త కుమారస్వామి తెలిపాడు. మృతురాలి భర్త కుమారస్వామి ది బోయగుబ్బ గ్రామం కాగా కొంతకాలంగా చిట్యాలలో నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# అధినేత అరెస్ట్‌కు నిరసనగా కదం తొక్కిన టీడీపీ శ్రేణులు

**మణుగూరు, విశాల భారతి** :ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టు నిరసనగా మంగళవారం నాడు వివిధ రకాల పార్టీల నాయకుల ప్రజాప్రతినిధులు ఆయనకు మద్దతు ఇస్తూ ప్లకార్డులతో మణుగూరు పట్టణంలో అంబేద్కర్ కూడలి వద్ద ర్యాలీని నిర్వహించారు. సైకో జగన్ పోవాలి అని, సైకిల్ బాబు రావాలి అంటూ నినాదాలు చేస్తూ, చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి వెంటనే విడుదల చేసే వరకు తమ ఆందోళనలను కొనసాగుతాయని నిరసన ప్రదర్శన చేపట్టారు. స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చి శాంతియుతంగా నిరసనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టి హైటెక్ సిటీ మాంత్రికున్ని అరెస్టు చేశారని విమర్శించారు. చంద్రబాబు నాయుడుని వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు. ఈ ఆందోళనలో చంద్రబాబు నాయుడు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీలకు అతీతంగా ర్యాలీని నిర్వహించారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లు చరిత్రాత్మక నిర్ణయం



దేవరుప్పుల విశాల భారతి: ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన మహిళా రిజర్వేషన్ బిల్ ఒక చారిత్రాత్మక నిర్ణయమని 'బిజెపి నాయకురాలు దుబ్బ ప్రసన్నలక్ష్మి రాజశేఖర్ గౌడ్' అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై భారతీయ జనతా పార్టీకి ఉన్న గౌరవము చిత్త శుద్ధి దేశంలోని మహిళలు సాధికారిక సాధించాలన్న నరేంద్ర మోడీ లక్ష్యానికి అడుగులు వేస్తూ నిన్న కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయానికి దేశంలోని ప్రజల అందరి తరపున నరేంద్ర మోడీ గారికి ధన్యవాదాలని.. భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ గడిచిన 10 సంవత్సరాలలో ముఖ్యమైన క్యాబినెట్ హోదా పదవులిస్తూ ముందుకెళుతూ ఉందని.. రాబోయే రోజులలో ఈ మహిళా రిజర్వేషన్ బిల్ ద్వారా దేశంలోని రాజకీయాలలో సంచలనాత్మకమైన మార్పులు దేశాభివృద్ధికి ఉపయోగపడే విధంగా ఉంటాయని అన్నారు.

# జిల్లా ఆఫీసర్లకు కలెక్టర్ షోకాజ్ నోటీసులు




**నిజామాబాద్, విశాల భారతి:**నిజామాబాద్ జిల్లా స్థాయి అధికారులపై జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సీరియస్ అయ్యారు. ఈనెల 17న జరిగిన జాతీయ సమైక్యత దినోత్సవానికి హాజరు కాని అధికారులను ఎందుకు సస్పెండ్ చేయకూడదో తెలపాలని కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి 100 మంది అధికారులు, సిబ్బంది లేకపోవడంతో ఆయన అసహనానికి గురయ్యారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17న రాష్ట్ర ప్రభుత్వం జాతీయ సమైక్యత దినోత్సవం పాటించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. జిల్లా ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ లో జాతీయ సమైక్యత దినోత్సవం గురించి వారం రోజులుగా జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసిన విషయం విధితమే. సోమవారం జరిగిన జాతీయ సమైక్యత దినోత్సవానికి కలెక్టరేట్ లోని ఉన్న జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది హాజరు కాకపోవడంతో జాతీయ సమైక్యత దినోత్సవం అధికారులు లేక వెలవెలబోయింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకొని జిల్లా అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. డీపీసీలో ఉండి కూడా జాతీయ సమైక్యత దినోత్సవానికి హాజరుకాని అధికారులను ఎందుకు సస్పెండ్ చేయకూడదు.. 24 గంటల్లో వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీసులు జారీ చేసినట్టు తెలిసింది. జిల్లాలో తొలిసారి పదుల సంఖ్యలో అధికారులకు సిబ్బందికి నోటీసులు జారీ కావడం కలకలం రేపింది. అధికారులు ఇచ్చే వివరణ ఆధారంగా కలెక్టర్ చర్యలు ఉంటాయని సమాచారం. జిల్లా కలెక్టర్ అధికారులపై చర్యలు తీసుకోకుండా ఉండేందుకు ఇప్పటికే కొందరు పైరవీలు చేస్తున్నట్టు సమాచారం.



## ఎమ్మెల్సీ కవిత వల్లనే మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం

■ ఐకెపి ఏపీఎం కుంట శ్రీనివాస్

**బాల్కొండ, విశాల భారతి:** నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సుదీర్ఘ పోరాటం వల్లనే మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ లో ప్రవేశ పెట్టడం జరిగిందని భీమ్‌గల్ ఐకెపి ఏపీఎం కుంట శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మహిళా బిల్లు పార్లమెంట్ లో ఆమోదం పొందడంతో ఎమ్మెల్సీ కవితకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఐకెపి కార్యాలయం ఆవరణలో సెర్ప్ సిబ్బంది, మహిళా సమాఖ్య సభ్యులు ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జనాభాలో సగానికి పైగా ఉన్న మహిళలకు ఈ విధంగా చట్ట సభల్లో న్యాయం జరగడం పట్ల భీమ్‌గల్ మహిళా సమాఖ్య ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిసి పురస్తు నరేష్, రఘుపతి, గంగాధర్, కావ్య, లక్ష్మి, లక్ష్మి, సుమలత, గణేష్, ముత్యం తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ లో చేరిన మోతే గ్రామ యువకులు

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలం మోతే గ్రామానికి చెందిన 40 మంది యువకులు కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే యువతకు, నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని భావిస్తూ కాంగ్రెస్ పార్టీనీ ముత్యాల సునీల్ కుమార్ ను గెలిపించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు వారు తెలిపారు. ముత్యాల సునీల్ కుమార్ వారికి ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గంలో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దైడి సురేష్, బేజ్జోరా మాజీ సర్పంచ్ మూడెడ్ల ప్రకాష్, మహిపల్, జుబైర్, నవీద్ భాయ్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**నారాయణఖేడ్, విశాల భారతి:**నారాయణఖేడ్ మండల్ వెంకటాపూర్ కిసాన్ నాయక్ తండా బిఆర్ఎస్ నాయకులు రమ్య నాయక్, జైత నాయక్, విజయ్ నాయక్, అనిల్, రవి, సురేష్, రాజేష్, కుబ్యలకు పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ సురేష్ షేట్కార్ కాంగ్రెస్ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శంకరాయ్యస్వామి, భక్షిరాం నాయక్, మాజీ ఎంపీటీసీ మారుతీ నాయక్, బియస్ విర్ శెట్టి, రాంగ్ లాల్ తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమం

**సైదాపూర్, విశాల భారతి:**మండలంలోని సోమారం గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని నవ చైతన్య యూత్ ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్ద మంగళవారం చిగుల మానస గణేష్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా విఘ్నేశ్వరుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వాహకులు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం మీన్న అని, అన్నం పరబ్రహ్మ స్వరూపం అని.. అన్న ప్రసాదాన్ని వృధా చేయకుండా చూడవలసిన బాధ్యత ప్రతి భక్తుడి పై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ యూత్ నాయకులు పెరుమాండ్ల భరద్వాజ, అగస్త్య, హరీష్, గణేష్, మణికంఠ, మనోజ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## నేటి పిల్లలే రేపటి హిందూ ధర్మ రక్షకులు

**పాలేరు, విశాల భారతి:**నేటి పిల్లలే రేపటి హిందూ ధర్మ రక్షకులు అని యలగందుల వీరభద్రం అన్నారు. తిరుమలయపాలెం మండలం పాతర్లపాడు గ్రామం రావి చెట్టు బజార్ లో పిల్లలు వినాయక ఉత్సవాలు నిర్వహించారు. రెండవ రోజు పూజలో భాగంగా సతీసమేతంగా వీరభద్రం పాల్గొన్నారు.





## అంగన్వాడి ఉద్యోగుల సమ్మెకు కాంగ్రెస్ మద్దతు

**ఆమనగల్లు, విశాల భారతి:**రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయని రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఆమనగల్లులో అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించారు. అంగన్వాడి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను విన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వారికి మద్దతు ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ ఏళ్ల నుంచి పని చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు

## డెంగ్యూతో డాక్టర్ మృతి..

**నారాయణ్ ఖేడ్, విశాల భారతి :**డెంగ్యూ వ్యాధితో వైష్ణవి అనే డాక్టర్ మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఖేడ్ మండలం వెంకటపురం గ్రామానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ రాములు కూతురు వైష్ణవి ఎంబిబిఎస్ డాక్టర్. మంగళవారం హైదరాబాదులోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 10 గంటల సమయంలో అకస్మాత్తుగా మృతి చెందారు. వైష్ణవి నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ పూర్తి చేసి హైదరాబాదులోని పీజీ కోర్సు చేస్తున్నారు. గత మూడు రోజుల క్రితం జ్వరం రావడంతో ఆస్పత్రిలో చికిత్స కోసం అడ్మిట్ కాగా, మూడు రోజుల నుంచి చికిత్స కొనసాగుతుండగా ఆరోగ్యం క్షీణించడంతో మృతి చెందింది. వైష్ణవి మృతి పట్ల వెంకటపూర్ గ్రామంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి.






## వారంటీ లేని గ్యారంటీ స్కీమ్స్‌ను ప్రజలు నమ్మొద్దు

■ పీఏసీఎస్ చైర్మన్ హరిప్రసాద్, జడ్పీ ఫ్లోర్‌లీడర్ శ్రీనివాస్

**తొర్రూరు, విశాల భారతి :** తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ, వారంటీలు లేని గ్యారంటీ స్కీమ్స్‌ను ప్రజలు నమ్మవద్దని పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ లు అన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, ఆర్బీఎస్ మండల కోఆర్డినేటర్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డితో పాటు ముఖ్యనాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో హరి ప్రసాద్, శ్రీనివాస్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన విజయభేరి సభలో సోనియా గాంధీ ప్రకటించిన గ్యారెంటీ ఉచిత హామీలను తెలంగాణ ప్రజలు నమ్మరని, అధికారం కోసం కాంగ్రెస్ పగటికలలు కంటుందని ఎద్దేవా చేశారు. వారెంట్ లేని గ్యారెంటీ పథకాలను కర్ణాటక రాష్ట్రంలో అమలు చేసి కర్ణాటకను ఆగం చేసింది కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను కాపీ కొట్టడమే కాకుండా, మీరు పరిపాలిస్తున్న హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలలో ఈ హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ పాలిస్తున్న రాష్ట్రాల్లో రూ. 600 నుండి రూ. 800 ఇస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక అధిక పెన్షన్ మొత్తం ఇస్తున్నట్లు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 24గంటల కరెంట్, సాగు నీరు, ఇంటింటికి శుద్ధి చేసిన త్రాగు నీరు ఇస్తుంటే కాంగ్రెస్ పార్టీ పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ రూ. 2 లక్షలను తెలంగాణ ప్రభుత్వం రూ. 5 లక్షలకు పెంచి పేదల జీవితాలలో వెలుగులు నింపిందన్నారు. రైతులకు రైతుబంధు, రైతు బీమా, కళ్యాణలక్ష్మి, రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, సబ్బండ వర్గాల అభివృద్దే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందనీ అన్నారు. ఎవరు ఎన్ని చెప్పినా, ఎన్ని ఉచిత హామీలు ఇచ్చినా ప్రజలు నమ్మరని, తెలంగాణ ప్రజలు ఎప్పుడో నిర్ణయించుకున్నారని ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం హాట్రిక్ సాధించడం ఖాయమని తెలిపారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును నాలుగో సారి అత్యధిక మెజారిటీతో పాలకుర్తి ప్రజలు గెలిపిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, నాయకులు దొంగరి శంకర్, అంకూస్, రాయిశెట్టి వెంకన్న, ఎన్నమనేని శ్రీనివాసరావు, పేర్ల జంపా, తూర్పాటి రవి, హపావత్ సురేష్, వల్లపు యాకయ్య, ఎర్రం రాజు, చిట్టి మల్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## మండల కేంద్రంలో స్వచ్ఛత హి సేవ

■ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కొండ గణేష్

**సైదాపూర్, విశాల భారతి:**స్వచ్ఛ భారత్ దివస్ ను పురస్కరించుకుని మంగళవారం సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు కొండ గణేష్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్అర్బన్, గ్రామీణ్ సంయుక్తంగా సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 23 వరకు వార్షిక స్వచ్ఛతా హీ సేవా (ఎస్ హెచ్ ఎస్) పక్షోత్సవాలను నిర్వహిస్తున్నాయి. ఇండియన్ స్వచ్ఛతా లీగ్ 2.0, సఫాయిమిత్ర సురక్షా శిబిరం, సామూహిక పరిశుభ్రతా వంటి వివిధ కార్యక్రమాల ద్వారా దేశ వ్యాప్తంగా కోట్లాది మంది పౌరుల భాగస్వామ్యాన్ని సమీకరించాలని.. ఈ పక్షోత్సవం లక్ష్యంగా పెట్టుకుందni అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జాక్కి తిరుమల, కారోబార్ రమేష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా బలోపేతం కావాలి

**ఆమనగల్లు, విశాల భారతి:**యువత తమకు అందివచ్చిన అవకాశాలను ఉపయోగించుకుంటూ తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకొని స్వయం ఉపాధి రంగాలలో స్థిరపడి, ఆర్థికంగా బలోపేతం కావాలని బిఆర్ఎస్ నాయకులు సయ్యద్ ఖలీల్ తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా తమకు నచ్చిన రంగాలలో, వృత్తి పరమైన రంగాలలో గాని, బిజినెస్ పరంగా గాని ఎదగాలన్నారు. ఆమనగల్లు పట్టణంలో అజయ్ బ్రాస్ బ్రాండ్ షాప్ ను సయ్యద్ ఖలీల్ ముఖ్యఅతిథిగా హాజరై, ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ రెగులర్ గా కస్టమర్ లతో లాభదాయకంగా నడవాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాండు నిర్వాహకులు సురేష్ సమీర్, జగన్, సిద్ధు, యాదగిరి, ప్రవీణ్, పవన్, మున్సిపాలిటీ నాయకులు ఎం వెంకటయ్య, చలి చీమల సతీష్, మత్తయ్య, వసుపుల రంజిత్, జంతుక శివ, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆరు స్కీములతో అధికారంలోకి వస్తాం

■ తమిళనాడు సీఎల్పీ నేత సెల్వ పెరుంతగై

**తొర్రూరు, విశాల భారతి :** తెలంగాణలో ఆరు గ్యారెంటీ స్కీములతో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని తమిళనాడు సీఎల్పీ నేత సెల్వ పెరుంతగై స్పష్టం చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీముల కార్డులను కాంగ్రెస్ నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన తమిళనాడు సీఎల్పీ నేత సెల్వ పెరుంతగై గ్యారెంటీ స్కీముల కార్డులను స్థానికులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తామని చెప్పామని..ఆ మాట నిలబెట్టుకున్నామన్నారు. ఇప్పుడు తెలంగాణకు ఇచ్చే గ్యారంటీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలిరోజు నుంచే అమల్లోకి తెస్తామన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ఇచ్చే హామీలు అమలు చేయదని ఎన్నికల ప్రచారంలో నరేంద్రమోదీ అన్నారని, కానీ.. మంత్రివర్గం ప్రమాణ స్వీకారం రోజే అమల్లోకి తెచ్చామని తెలిపారు. తెలంగాణలో కూడా ఇచ్చిన హామీలన్నీ మంత్రివర్గం కొలువుదీరిన రోజు నుంచే అమల్లోకి తెస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి మహాత్మాగాంధీ అధ్యక్షుడిగా ఎన్నికై 2024 నాటికి వందేళ్లు పూర్తి కావస్తుందని, ఆయనకు నివాళిగా 2024లో బీజేపీని అధికారం నుంచి దించేద్దామన్నారు. తెలంగాణ నుంచి నూతనోత్తేజంతో, స్పష్టమైన సందేశంతో వెళదామని, రానున్న అన్ని ఎన్నికల్లోనూ విజయం సాధిద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణలో చరిత్ర సృష్టించేందుకు కాంగ్రెస్ సిద్ధమైందని, రైతుల కోసం వరంగల్, యువత కోసం హైదరాబాద్, వృద్ధుల కోసం ఖమ్మంలో డిక్లరేషన్లు చేసిందని గుర్తుచేసారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీములతో పార్టీపై ప్రజల్లో అచంచల విశ్వాసం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు లకావత్ లక్ష్మీనారాయణ నాయక్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హామ్య నాయక్, రాపాక సత్యనారాయణ, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, గిరగాని కుమారస్వామి, సురేష్ నాయక్, పెద్ది కృష్ణమూర్తి, ముద్దసాని సురేష్, నాయకులు మొగుళ్ల అశోక్ గౌడ్, కందాడి అచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కుటుంబ సభ్యులతో తొలి వినాయక చతుర్థి ఘనంగా జరుపుకున్న క్లీంకార

గ్లోబల్‌స్టార్ రామ్ చరణ్ అయ్యప్పమాల వేసుకుని కనిపిస్తున్నారు. మరో వైపు ఉపాసన సంప్రదాయంగా చీరకట్టుతో ఉన్నారు. వీరిద్దరికీ ఈ ఏడాది మరపురానిదిగా మారిందనే చెప్పాలి. ఎందుకంటే వారి జీవితాల్లోకి క్లీంకార అడుగు పెట్టింది. మూడు నెలలలు అమ్మమ్మ ఇంట్లో ఉన్న ఈ మెగా ప్రిన్సెస్ ఇప్పుడు కొణిదెల వారింటిలోకి అడుగు పెట్టింది. ఈ ఏడాది కొణిదెల ఫ్యామిలీ గణేష్ చతుర్థి వేడుకలను ఎంతో ఘనంగా సెలబ్రేట్ చేసుకుంది. ఈ ఫొటోలను రామ్ చరణ్, ఉపాసనలు సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఆ వీడియో గ్లింప్స్ అందరిలోనూ సంతోషాలను నింపింది. క్లీంకారతో జరుపుకున్న ఈ గణేష్ వేడుకలు.. వాటికి సంబంధించిన ఫొటోలు అందరి మనసులను హత్తుకుంటున్నాయి. నెట్టింట వైరల్ అవుతున్న ఈ ఫొటోలు అందరిలో పండుగ ఉత్సాహాన్ని నింపుతున్నాయి. ఉపాసన తల్లిదండ్రులు శోభన, అనీల్ కామినేనిలతో మూడు నెలల పాటు అమ్మమ్మ ఇంట్లోని ఉన్న క్లీంకార ఇప్పుడు కొణిదెలవ వారింట అడుగు పెట్టింది. తమ ఇంట్లోకి తొలిసారి అడుగు పెట్టిన చిన్నారికి రామ్‌చరణ్, గ్రాండ్ పేరెంట్స్ చిరంజీవి కొణిదెల, సురేఖ అద్భుతంగా స్వాగతం పలికారు. చిన్నజీయర్ స్వామి వారి ఆశ్రమంలో వేదాలను అధ్యయనం చేస్తోన్న పండితులు ఆ గణానాథుని వేద మంత్రాలతో స్తుతిస్తుండగా క్లీంకార ఇంట్లోకి అడుగు పెట్టటం వారందరికీ ఎంతో ప్రత్యేకంగా నిలిచింది. ఓ వైపు గణేష్ చతుర్థి, మరో వైపు క్లీంకార ఇంట్లోకి అడుగు పెట్టటం అనేది కుటుంబ సభ్యులకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది.







చీటర్ మూవీ విడుదల సందర్భంగా సినిమా నిర్మాత SRR FORTUNE INFRA MDపారుపాటి శ్రీనివాస్ రెడ్డి గారితో పాటు చిత్ర బృందంతో ఈ రోజు సబిత ఇంద్ర రెడ్డి గారి, రామ్ గోపాల్ వర్మని కలవడం జరిగింది. రేఖ నిరోషా, చంద్రకాంత్ దత్త, నరేందర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం చీటర్. బర్ల నారాయణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను ఎస్‌ఆర్‌ఆర్ ప్రొడక్షన్ పతాకంపై పరుపాటి శ్రీనివాసరెడ్డి, కటూరి రమేష్ నిర్మిస్తున్నరు. ఈ సినిమా సెప్టెంబర్ 22న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## స్పెషల్ పోస్టర్ తో 'సైంధవ్'



విక్టరీ వెంకటేష్ 75వ మైల్ స్టోన్ మూవీ 'సైంధవ్'. హిట్‌వర్స్ ఫేమ్ శైలేష్ కొలను ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా, నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై వెంకట్ బోయనపల్లి భారీ కాన్వాస్‌పై అత్యున్నత స్థాయి నిర్మాణం, సాంకేతిక ప్రమాణాలతో నిర్మిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. గణేష్ చతుర్థి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ ఒక స్పెషల్ పోస్టర్ ని విడుదల చేశారు. ఈ పోస్టర్ లో వెంకటేష్, శ్రద్ధా శ్రీనాథ్, బేబీ సారా.. సరదాగా ఫ్యామిలీ టైం ని గడుపుతూ ఆనందంగా కనిపించారు. వెంకటేష్ 75వ మైల్ స్టోన్ మూవీగా రూపొందుతున్న 'సైంధవ్'ని మేకర్స్ చాలా జాగ్రత్తలు తీసుకొని ఎక్కడా రాజీపడకుండా నిర్మిస్తున్నారు. ఇప్పటివరకూ విడుదలైన 'సైంధవ్' ప్రమోషనల్ కంటెంట్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది.

## 21న 'టైగర్ నాగేశ్వరరావు' సెకండ్ సింగిల్



పాన్ ఇండియా మూవీ 'టైగర్ నాగేశ్వరరావు' మేకర్స్ మ్యూజిక్ జర్నీని ఎక్ దమ్ అనే ఎలక్ట్రిఫైయింగ్ నంబర్‌తో ప్రారంభించారు. ఈ పాట సూపర్ హిట్ అయ్యింది. టైగర్ నాగేశ్వరరావులోని రొమాంటిక్ యాంగిల్‌ని ఈ పాట చూపించింది. ఇప్పుడు టైగర్ మ్యాసీ సైడ్ ని చూపించాల్సిన సమయం వచ్చింది. సెప్టెంబరు 21న విడుదల కానున్న రెండవ పాట వీడు లో టైగర్ నాగేశ్వరరావు ఫెరోషియస్ అవతార్ ని చూపించనున్నారు. పోస్టర్ లో టైగర్ నాగేశ్వరరావుగా రవితేజ ఇంటెన్స్, ఫెరోషియస్ గా నడుచుకుంటూ కనిపించారు. అతను బీడీ తాగుతున్నప్పుడు, వెనుక ఉన్న వ్యక్తులు క్రేజీగా వైల్డ్ డ్యాన్స్ లు చేయడం కనిపిస్తోంది. ఈ పోస్టర్ టైగర్ నాగేశ్వరరావుకి తగినంత ఎలివేషన్ ఇస్తుంది, సెప్టెంబర్ 21న మనం ఎలాంటి మాసీవ్ నెంబర్ ని చూడబోతున్నామో ఊహించుకోవచ్చు.

## జాన్వీ కపూర్ క్లీవేజ్ షో

అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ మరోసారి సోషల్ మీడియాలో సందడి చేస్తోంది. హాట్ ఫోటోలతో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. నెట్ ఫ్లిక్స్ అఫిషిల్ ఇండియా అకౌంట్ లో జాన్వీ కపూర్ హాట్ ఫోటోలను షేర్ చేయడం జరిగింది. జాన్వీ కపూర్ చేసిన వెబ్ సిరీస్ కు సంబంధించిన ప్రమోషన్ లో భాగంగా ఈ ఫోటోలను షేర్ చేశారు. ఒక వైపు బాలీవుడ్ లో సినిమాలు చేస్తూ మరో వైపు తెలుగు సినిమా ల్లో కూడా నటిస్తోంది. ప్రస్తుతం ఎన్టీఆర్ తో దేవర సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. దేవర సినిమా తర్వాత తెలుగు లో మరో సినిమాను చేసేందుకు ఓకే చెప్పిందట. ఇప్పటి వరకు ఆ విషయమై అధికారికంగా క్లారిటీ రాలేదు కానీ కచ్చితంగా జాన్వీ కపూర్ తెలుగు లో మరిన్ని సినిమాలు చేయబోతుందని టాక్. తాజా ఫోటో షూట్ లో క్లీవేజ్ షో చేస్తూ అందరి దృష్టిని ఆకర్షించింది. ముందుకు వంగి మరీ ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది అంటూ కొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి అతిలోక సుందరి అంటూ తల్లికి ఉన్న బిరుదు కు తాను పూర్తిగా అర్హురాలిని అని నిరూపించుకునేందుకు సాధ్యం అయినంతగా కృషి చేస్తోంది. తాజా ఫోటో షూట్ తో జాన్వీ కపూర్ మళ్లీ అవ్వడంతో అభిమానులు ఆనందం చేస్తున్నారు.





## హాట్ స్టిల్స్ లో ప్రగ్యా

చేసింది తక్కువ సినిమాలైనా గ్లామరస్ బ్యూటీగా మంచి క్రేజ్ అందుకున్న హీరోయిన్స్ లలో ప్రగ్యా జైస్వాల్ ఒకరు. ఈ బ్యూటీ మొదట్లోనే నటిగా మంచి గుర్తింపును అయితే అందుకుంది. మోడల్ గా కెరియర్ స్టార్ట్ చేసిన అమ్మడు ఆ తర్వాత సినిమా ప్రపంచంలోకి చాలా తొందరగానే అడుగు పెట్టింది. ఇక ఆ రూట్లో మాత్రం ఆమెకు మంచి గుర్తింపు అయితే లభించింది. కానీ మరో స్థాయికి వెళ్లే సినిమా అవకాశాలు మాత్రం రాలేదు. అయినప్పటికీ తన గ్లామర్ తో మాత్రం ఎప్పటికప్పుడు తన ఉనికిని చాటుకుంటూనే ఉంది. ఇక రీసెంట్గా అమ్మడు పోస్ట్ చేసిన ఫోటోలు చూస్తే కుర్రాళ్ళు గుండెలు పట్టుకోవాల్సిందే అనేలా కామెంట్స్ అయితే వస్తున్నాయి. గతంలో బికినీలో కూడా ఫోటోలకు స్టిల్స్ ఇచ్చిన ఈ బ్యూటీ ఈసారి స్టైలిష్ పొట్టి డ్రెస్సులో మాత్రం అంతకుమించి అనేలా స్టన్ అయ్యేలా చేసిందని అంటున్నారు. పెద్దగా మేకప్ లేకుండా అమ్మడు చిరునవ్వుతోనే తన గ్లామర్ కు మరింత ఆకర్షణను పెంచింది. ప్రగ్యా జైస్వాల్ కి మంచి అవకాశాలు రావడం లేదు. కానీ ఆమెను గ్లామర్ యాంగిల్ లో వెండితెరపై ప్రజెంట్ చేస్తే మంచి క్రేజ్ వచ్చే అవకాశం ఉంది అని ఆమె ఫాలోవర్స్ పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. ఇక ఈ బ్యూటీ సినిమా కెరియర్ విషయానికి వస్తే 2014లో తన ప్రయాణాన్ని మొదలు పెట్టింది. మొదట్లో తమిళ్ హిందీలో చకచకా రెండు సినిమాలు చేసింది. కానీ అవేమి ఎంతగా సక్సెస్ కాలేదు. ఇక తెలుగులో మిర్చి లాంటి కుర్రాడు అనే సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత వరుణ్ తేజ్ కంచె సినిమాతో ఆమెకు మొదటి సక్సెస్ అయితే లభించింది. ఆ సినిమాలో ఆమె చేసిన పాత్రకు పలు అవార్డులు కూడా దక్కాయి. ఇక ఆ తరువాత గుంటూరు నక్షత్రం, జయ జానకి నాయక, ఆచారి అమెరికా యాత్ర, అఖండ సినిమాలు చేసింది. ముఖ్యంగా అఖండ సినిమా ఆమెకు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని ఇచ్చింది. అయితే గత ఏడాది సన్నాఫ్ ఇండియా మాత్రం ఆమెకు నిరాశను మిగిల్చింది. ఇక ప్రస్తుతం హిందీలోనే ఒక వెబ్ సిరీస్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది.



## 'స్కంద' నుండి కల్ట్ మామా సాంగ్

బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను, ఉస్తాద్ రామ్ పోతినేని క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'స్కంద'-ది ఎటాకర్.. గ్లింప్స్, టీజర్, ట్రైలర్, పాటలు.. ఇలా ప్రతి ప్రమోషనల్ కంటెంట్ అంచనాలను పెంచింది. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో మేకర్స్ ప్రమోషన్స్ లో డోస్ పెంచారు. ఈ రోజు, గణేష్ చతుర్థి సందర్భంగా, ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కల్ట్ మామా పాటను విడుదల చేసారు. కల్ట్ మామా ని సాలిడ్ బీట్‌లతో హైలీ మాస్ ఎనర్జిటిక్ పాటగా కంపోజ్ చేశారు ఎస్ఎస్ తమన్. ట్యూన్‌కి కమాండింగ్ బేస్ ఉంది. అనంత శ్రీరామ్ సాహిత్యం హీరో సత్తాను చాటింది. పాట రిథమ్, ఆర్కెస్ట్రా మాస్ ఎనర్జీని నింపాయి. కల్ట్ మామాని రమ్య బెహెరా, మహాతో కలిసి హేమ చంద్ర పాడారు. వారి వోకల్స్ పాట ఎనర్జీని పెంచాయి. ఈ పాట మన కల్ట్ మోడ్‌ని యాక్టివేట్ చేసి మ్యాడ్ మేనియాను ఎంజాయ్ చేసేలా వుంది. రామ్ పోతినేని మాసీవ్ ఎనర్జీ బిగ్గెస్ట్ స్ట్రెంత్. రామ్ పూర్తిగా రగ్గడ్ అవతార్‌లో కనిపించారు. అతని ఎక్స్ టార్డినరీ డ్యాన్స్ మూమెంట్స్ విజువల్స్‌కు అందాన్ని జోడించాయి. ఊర్వశి రౌతేలా సిజ్లింగ్ షో మరో ఆకర్షణ. ఈ సాంగ్ తన చుట్టూ ఉన్న హైప్‌ని అందుకొని సినిమాపై ఉన్న అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్లింది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.